ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY






బుధవారం 04 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 275
Wednesday 04 February 2026 | Vol.No 27 Issue No .275
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


## మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 : ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు మిగతా 2లో..

## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

- వివిధ రంగాలకు కేటాయింపులపై ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,ఫిబ్రవరి 3 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ మిగతా 2లో..



## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 : ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను మిగతా 2లో..

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి

హైదరాబాద్,ఫిబ్రవరి 3 : రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో మిగతా 2లో..



# మేడారం జాతర విజయవంతం

- ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం
- ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర పూర్తి
- మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క



హైదరాబాద్,ఫిబ్రవరి 3 : ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ మిగతా 2లో..

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో హామీ

- కొనుగోళ్లు తగ్గిస్తామని భారత్ హామీ ఇచ్చింది
- అందుకే ట్రేడ్ డీల్ కు అంగీకరించాం
- అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ వెల్లడి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : ఎట్టకేలకు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిపై అటు అమెరికా, ఇటు ఆసియా రాజకీయ, వాణిజ్య వ్యవహారాల పరిశీలకులు, ప్రజా ప్రతినిధులు మిగతా 2లో..

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

- రోడ్డు ప్రమాదాలను నివారించేలా అవగాహన
- ప్రతిజ్ఞ వెబ్‌సైట్ ప్రారంభంలో మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్,ఫిబ్రవరి3 : రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు, తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే మిగతా 2లో..

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 3 :ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మిగతా 2లో..

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,ఫిబ్రవరి 3 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి మిగతా 2లో..

## కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

- కల్తీ సంగతి తెలిసీ మౌన్గా వైకాపా పాలకులు
- సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు
- కేబినేట్ వివరాలను వెల్లడించిన మంత్రులు



అమరావతి,ఫిబ్రవరి 3 :కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే మిగతా 2లో..

## వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

- గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయం
- ఒప్పందాన్ని స్వాగతించిన సిఎం చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి 3 : అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఒక చారిత్రక మైలు రాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18శాతంకు తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటోందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని చంద్రబాబు పేర్కొన్నారు.భారత్ - అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిగతా 2లో..

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

- మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 : అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల మిగతా 2లో..

## వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు.

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్గ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళు ,,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. అదే సమయంలో రైతుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొనేలా ముందస్తు ప్రచారం, సమన్వయం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతు నేస్తం వేదిక మరింత బలోపేతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా 15 శాతం జనాభా ఉన్న తెలంగాణాకు కనీసం రూ. 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా, రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం అందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమిషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు ఉంటుందని, దీనితో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, ఎన్. శ్రీధర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఇక బిలన్నా మల్లీ ఆదివరాణ దేశి... తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటను రెండేళ్లయినా ఒక్కరికి ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో హామీ

కీలకమైన విశ్లేషణలు చేశారు. ఈ డీల్‌కు దారితీసిన పరిస్థితులు, కారణాలను వారు లోతుగా విశ్లేషించారు. రష్యా నుంచి ఆయిల్ కొనే దేశాలపై 500 శాతం సుంకాలను బాదాలనే వివాదాస్పద బిల్లును ప్రతిపాదించిన అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామనే స్పష్టమైన హామీని భారత్ ఇవ్వబట్టే, ట్రేడ్ డీల్‌కు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పచ్చజెండా ఊపారని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై ఎడతెరిపి లేని దాడులు చేస్తున్న రష్యాకు అతిపెద్ద ఆదాయ వనరుగా మారిన భారత్ లాంటి కస్టమర్‌ను దూరం చేయడంలో ట్రంప్ సఫలం అయ్యారన్నారు. మొత్తం మీద భారత్‌తో ట్రేడ్ డీల్, రష్యా - ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే విషయాల్లో ట్రంప్ ప్లాన్ సక్సెస్ అయిందని గ్రాహమ్ కొనియాడారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ఆయన ఒక ట్వీట్ చేశారు. అమెరికా ప్రెసిడెంట్ భారీ సుంకాలను ప్రకటించినా, భారత్ చాలా సంయమనంతో వ్యవహరించిందని కొనియాడారు. ఈ విషయంలో భారత్‌ను ఇతర దేశాలు అనుసరించొచ్చున్నారు. భారత్ తన ప్రవర్తనా విధానంతో సుంకాల తగ్గింపు కంటే ఎక్కువగా మంచిపేరును సంపాదించిందని లిండ్సే గ్రాహమ్ కితాబిచ్చారు. రష్యా నుంచి చమురును కొంటున్న మిగతా పెద్ద దేశాలు రాబోయే రోజుల్లో భారత్‌ను అనుసరిస్తాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి పెరిగితేనే ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రాధాన్యం ఇస్తారన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ఇప్పుడు భారత్ తీసుకున్న నిర్ణయం అనేది ఆ దిశగా పడిన కీలక ముందడుగు లాంటిదన్నారు. "భారత్‌తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నందుకు ప్రెసిడెంట్ ట్రంప్?నకు అభినందనలు. అమెరికాకు అత్యంత ఆప్తదేశం భారత్. దానితో వాణిజ్య అవరోధాలు తొలగినందుకు సంతోషంగా ఉంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాను ఎదుర్కొనేందుకు అమెరికాకు భారత్ సహాయం అవసరం. కొత్త డీల్‌లో భాగంగా అమెరికా చమురును భారత్ కొంటుంది. రష్యాతో చమురు అనుబంధాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ఆపొచ్చు" అని పేర్కొంటూ అమెరికా సెనెట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ జిమ్ రిష్ ట్వీట్ చేశారు."ఇకపై భారత్‌కు మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా రైతులు ఎగుమతి చేయొచ్చు. అతిపెద్ద భారత మార్కెట్ వల్ల గ్రామీణ అమెరికాకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. జనాభా పెరుగుతుండటం అనే అంశం భారత మార్కెట్‌ను మరింత ఆకర్షణీయంగా మారుస్తోంది. కొత్తగా కుదిరిన ట్రేడ్ డీల్ అమెరికాకు ప్రయోజనకరం. ప్రత్యేకించి మా వ్యవసాయ రంగానికి కలిసొస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్‌తో ట్రేడ్ చేసి 1.3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును అమెరికా ఎదుర్కొంది. ఇకపై ఈ లోటు తగ్గుతుంది" అని అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి బ్రూక్ రోలిన్స్ పేర్కొన్నారు. "భారత్‌తో అమెరికా ట్రేడ్ డీల్ కుదరడం సంతోషకరం. ఇందుకోసం ప్రెసిడెంట్ ట్రంప్‌ను 'డీల్ మేకర్ ఇన్ చీఫ్' అని పిలవొచ్చు. చమురు డీల్స్ ద్వారా అమెరికాపై సిరుల వర్షాన్ని ట్రంప్ కురిపిస్తున్నారు. దేశానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి.

భారత్‌తో ఇంధన దౌత్యాన్ని నెరపడంలో ట్రంప్ సక్సెస్ అయ్యారు. అంతర్జాతీయ సంబంధాలు ఈ విధంగా బలోపేతం అయితేనే అమెరికా వికసిస్తుంది" అని అమెరికా హోం, ఇంధన వ్యవహారాల శాఖల మంత్రి డౌగ్ బుర్గమ్ తెలిపారు."ట్రేడ్ డీల్‌పై అమెరికాతో చర్చలు జరిపే క్రమంలో భారత్ వ్యవహరించిన తీరు భేష్. భారత్ చాలా ఓపికగా ఆచితూచి పావులు కదిపింది. ఏ తరుణంలోనూ అమెరికాతో ఉద్రిక్తతలు పెరిగే అవకాశాన్ని ఇవ్వలేదు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు తమ మార్కెట్‌లోకి ఎంట్రీని ఇవ్వలేమని భారత్ తేల్చి చెప్పింది. కానీ వాణిజ్య లోటుకు తావు ఇవ్వని, ట్రేడ్ డీల్‌ను మాత్రమే కుదుర్చుకుంటామని అమెరికా ప్రభుత్వం వాదించింది. దీంతో ఏటా దాదాపు 500 బిలియన్ డాలర్లు విలువైన అమెరికా వ్యవసాయ, టెక్నాలజీ, ఇంధన ఉత్పత్తులను కొనేందుకు భారత్ అంగీకరించింది. వస్తు,సేవల ఎగుమతిపరంగా తనకు అత్యంత ముఖ్యమైన అమెరికా మార్కెట్ కోసం భారత్ వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు ప్రతిగా భారత్‌పై విధించిన 25 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తామని అమెరికా ప్రకటించింది" అని అమెరికాకు చెందిన వాణిజ్య వ్యవహారాల అధ్యయన సంస్థ సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్)కు చెందిన నిపుణులు రిచర్డ్ రోసో విశ్లేషించారు.

## దేశ గోప్యతను అడ్డుకోలేరు

కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి.

కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు.2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. సీఎఫ్‌టీఆర్ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలని అన్నారు. కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే అన్నారు. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐకి అప్పటి ఈవో పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శకత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. హిందూధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైకాపా చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు.

## మన సహనమే విజయానికి బాట


వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

## మేడారం జాతర విజయవంతం

సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు. మా ఆదివాసీ సంస్కృతిలో నృత్యం అనేది ఒక భాగం. విదేశాల నుంచి వచ్చేవారు కూడా మా నృత్యాలను ఇష్టపడి చేస్తున్నారు. అలాంటప్పుడు మా సొంత గడ్డపై, మా సంస్కృతిలో భాగంగా నేను నృత్యం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ఇది తన మూలాలకు, ప్రజలకు ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు. వచ్చే జాతర నాటికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో రాబోయే గోదావరి పుష్కరాల గురించి ములుగు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు. ఈ పౌరవ రోడ్డు భద్రత అంటే కేవలం అమలు మాత్రమే కాదని,




కుటుంబాలు, పిల్లలు మరియు తెలంగాణలోని ప్రతి తోటి పౌరుడికి సమిష్టి వాగానం అని గురు చేసుంది.ఇది రోడ్డు భద్రతకు ప్రభుత్వం యొక్క బలమైన సంస్థాగత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..విద్యార్థులకు తల్లిదండ్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రతకు ఉపయోగించుకోవడానికి ఈరోజు రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రతిజ్ఞా వెబ్‌సైట్ ప్రారంభించిందిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రతిజ్ఞ రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి కారణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు నిబంధనల పాటిస్తామని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అగ్రిమెంట్ ద్వారా విద్యార్థులతో ఉన్న వారి బాండింగ్ తో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆకాక్షించారు.ఇది ఆ÷-లనైన్ లో క్షేత్ర స్థాయిలో ప్రతి మోటార్ వెహికిల్ ఉన్న వారి దగ్గరకు తీసుకుపోయి రవాణా శాఖ అధికారులు పెద్ద ఉద్యమంలో తీసుకుపోవాలి.కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య,రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పె÷టటిం తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

# టీ పార్టీ పేరుతో స్టాక్ ట్రేడింగ్ మోసం..

## న్యాయవాదిని రూ.40 లక్షలు కొల్లగొట్టిన సైబర్ కేటుగాళ్లు




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 3(విజన్ ఆంధ్ర ): స్టాక్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయన్న ఆశ చూపుతూ సైబర్ నేరగాళ్లు ఓ మహిళా న్యాయవాదిని భారీగా మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. రామంతాపూర్‌కు చెందిన 41 ఏళ్ల మహిళా న్యాయవాది, సైబర్ మోసగాళ్ల వలలో పడి దాదాపు రూ. 40 లక్షలు కోల్పోయారు. గత డిసెంబర్ నెలలో వాట్సాప్‌కు వచ్చిన ఓ అనుమానాస్పద లింక్‌ను క్లిక్ చేసిన బాధితురాలు, "టీ పార్టీ" అనే గ్రూప్‌లో చేరారు. ఆ గ్రూప్‌లో ఉన్న ఓ మహిళ, స్టాక్ ట్రేడింగ్‌లో ఎలాంటి రిస్క్ లేకుండా భారీ లాభాలు వస్తాయని నమ్మబలికింది. మొదట పరీక్షార్థంగా పెట్టిన రూ. 10 వేల పెట్టుబడికి విత్‌డ్రా సౌకర్యం కల్పించడంతో బాధితురాలికి నమ్మకం పెరిగింది. ఆ తర్వాత దశలవారీగా మరింత పెట్టుబడి పెట్టాలని సూచించడంతో, మొత్తం రూ. 40 లక్షలు వివిధ ఖాతాల ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశారు. కొద్ది రోజులకే తమ వాలెట్‌లో రూ. 70 లక్షల లాభాలు ఉన్నట్లు చూపించారు. అయితే, ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసేందుకు ప్రయత్నించగా, ట్యాక్స్, ప్రాసెసింగ్ ఫీజుల పేరిట మరిన్ని డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనుమానం వచ్చిన బాధితురాలు విత్‌డ్రా కోసం ప్రయత్నించగా, అకస్మాత్తుగా విత్‌డ్రాలు రద్దు చేయడంతో పాటు, గ్రూప్ అడ్మిన్లు సంప్రదింపులు నిలిపివేశారు. మోసపోయినట్లు గ్రహించిన మహిళా న్యాయవాది సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు, సోషల్ మీడియా లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా వచ్చే పెట్టుబడి ఆఫర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రిస్క్ లేకుండా లాభాలు వస్తాయన్న మాటలను నమ్మవద్దని సూచించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి దేవజ్యోతి ముమ్మర ప్రచారం

సత్తుపల్లి ఫిబ్రవరి 3, (విజన్ ఆంధ్ర): సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి మున్సిపాలిటీ పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవజ్యోతి వెంగళరావు నగర్ పరిధిలో ఉధృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మద్దతుదారులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా దేవజ్యోతి స్థానిక నివాసితులతో నేరుగా ముచ్చటించారు. చిన్న, పెద్ద హలో ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా దేవజ్యోతి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ముఖ్యంగా పదో వార్డు పురోభివృద్ధే నా ధ్యేయం. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతాయి. మన వార్డు అభివృద్ధికి, మీ సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అండగా



ఉంటాను. మీ అమూల్యమైన ఓటును 'హస్తం' గుర్తుపై వేసి, నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పదో వ వార్డు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ నాణ్యమైన ఆహారం అందించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 ( విజన్ ఆంధ్ర ) : ప్రజలందరికీ నాణ్యమైన ఆహారం అందాలనే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆహార భద్రత సలహా కమిటీ సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశ్వరి,సుధీర్‌లు ఆహార భద్రతపై వివిధ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వసతి గృహాల్లో, పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ఆహార భద్రత నియమాలను పాటించాల న్నారు. అంగన్వాడి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వసతి గృహాల్లో అందిస్తున్న భోజనాన్ని



అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల్లో, పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న హోటళ్లకు తప్పని సరిగా లైసెన్సులు కలిగి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భోజన నమూనాలను సేకరించి నాణ్యతలను పరిశీలించాలని వారు అధికారులు సూచించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించడమే కాకుండా పరిసరాలు పారిశుధ్యంగా ఉండేలా ఆహార అభద్రత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకాదేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి , ఆహార భద్రత అధికారి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మెలుకువ తీరం పుస్తకావిష్కరణ చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధారెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం కవి మోత్కూరి అశోక్ కుమార్ రాసిన మెలుకువ తీరం పుస్తకాన్ని నందిని సిద్ధారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న తెలుగు సాహిత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తెలంగాణ సాహిత్యాన్ని ఒడిసిపట్టి రచనలు చేస్తున్న కవి మోత్కూర్ అశోక్ కుమార్ ను అభినందించారు. ఇలాంటి రచనలు మరిన్ని చేయాల్సి ఉందని మోత్కూరి అశోక్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాలెశ్వరం శంకరం, తెలంగాణ రచయితల సంఘం సభ్యులు శంకర్, శ్రీరాములు, శంకర్,ప్రకాష్, శంకర్, కైలాస్, రమేష్ ,సాయిలు, అనిల్, లింగం, ప్రభాకర్ రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ చే క్యాలండర్ ఆవిష్కరణ


కొడిమ్యాల, జనవరి 3, కొడిమ్యాల మండల తాసిల్దార్ కిరణ్మేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు శ్రేయోభిలా షులకు అభినందనలు తెలిపారు.



# ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు భవనం నిర్మించాలి


## - పరమేశ్వర్ రెడ్డిని కోరిన నూతన కమిటీ ప్రతినిధులు

ఉప్పల్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర):ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవనం నిర్మించాలని క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు కోరారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, మీడియా సమావేశాలు, విలేకరుల సమావేశాలు, ఇతర కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుకునేందుకు అనువైన భవనాన్ని ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు నిర్మించాలని కోరారు. దీనికి స్పందించిన పరమేశ్వర్ రెడ్డి, ప్రతినిధుల అభ్యర్థనను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్



ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులకు ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ ఘన సత్కారం



ఉప్పల్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర):ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులు ఉప్పల్ మండల ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ విలేకరులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా చేరవేయడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా హిత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో విలేకరులతో సమన్వయంతో ముందుకు సాగుతామని ఎమ్మార్వో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# ముగిసిన బీపీ ఫ్యాషన్ టూర్-2025

## -దేశ వ్యాప్తంగా వినూత్నమైన ఫ్యాషన్ షోకేస్ నిర్వహణ



హైదరాబాద్, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : భారత దేశ వ్యాప్తంగా వినూత్నమైన ఫ్యాషన్ షోకేసులను నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్(బీపీ) ఫ్యాషన్ టూర్-2025 ఘనంగా ముగిసిందని పెర్నోడ్ రికార్డ్ ఇండియా సీఎంవో దేబశ్రీ దాస్ గుప్తా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎఫ్.డీ.సీ.ఐ చైర్మన్ సునీల్ సేఠీతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ టూర్, మూడు నగరాల వ్యాప్తంగా ఫ్యాషన్ అనుభవాలను విజయవంతంగా పునర్నిర్వచించి అధునాతనమైన డిజైన్ మార్గంలో ఫ్యాషన్ను ముందుకు సాగేట్లు చేసిందని అన్నారు. భారత దేశపు అత్యుత్తమ డిజైనర్ల సహాయ సహకారాలతో ఫ్యాషన్, స్టైల్ యొక్క ఆవిర్భావానికి రూపుదిద్దుతూ కొత్త ప్రమాణాలను కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ ఎడిషన్ సృజనాత్మకతను, సంస్కృతిని వేడుకగా జరుపుకునే వైవిధ్య భరితమైన డిజైన్ దృక్కోణాలను ఒక చోటికి చేర్చి, భారత దేశంలో భవిష్యత్తు ఫ్యాషన్‌కు వడిని కూర్చిందని అన్నారు.

# ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

## అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ



ఉప్పల్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర):ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలులో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా హిత కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

# ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులకు మాస శేఖర్ ఘన సత్కారం



ఉప్పల్ ఫిబ్రవరి 3(విజన్ ఆంధ్ర):ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఏఐఎస్‌సీఆర్‌పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాస శేఖర్ విలేకరులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని ప్రశంసించారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాల్లో మీడియా మిత్రుల సహకారం ఎప్పటికీ అవసరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా హిత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో మీడియాతో సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అజాగ్రత్త తగదు.. సీపీ సజ్జనార్ హెచ్చరిక!

హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర ): రోడ్డు ప్రమా దాలపై అవగాహన కల్పిస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ షేర్ చేసిన ఒక షాకింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



అతివేగం, నిర్లక్ష్యం ఎంతటి ఘోరాలకు దారితీస్తాయో ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. "మీ చిన్న అజాగ్రత్త ఎదుటివారి కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతుంది.. బాధ్యతగా వాహనాలు నడపండి" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రజలను కోరారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 3( విజన్ ఆంధ్ర ): సోషల్ మీడియా పోస్టులపై ఇష్టం వచ్చినట్లు కేసులు పెట్టడానికి వీలులేదు అంటూ తెలంగాణ హై కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకి వెళ్ళిన తెలంగాణ ప్రభుత్వం. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త శశిధర్ గౌడ్ (నల్ల బాలు)పై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్ళిన తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియా పోస్టులు పెట్టారని మూడు ఎఫ్ఐఆర్లు నమోదు చేసిన పోలీసులు. ఎఫ్ఐఆర్ లను కొట్టేసి, పలు మార్గదర్శకాలను జారీ చేసిన హైకోర్టు. సోషల్ మీడియా పోస్టులపై మెకానికల్‌గా కేసులు నమోదు చేయవద్దని పోలీసులకు మార్గదర్శకాలు హైకోర్టు. ఈ మార్గదర్శకాలు ఇబ్బందికరంగా ఉన్నాయన్న తెలంగాణ ప్రభుత్వం న్యాయవాది సిద్ధార్థ




లూత్ర. హైకోర్టు తీర్పును అభినందిస్తున్నామని, మార్గదర్శకాలు ఇవ్వడంలో తప్పేంలేదన్న సుప్రీంకోర్టు

# గుర్తుల కేటాయింపు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -03( విజన్ ఆంధ్ర): ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వైరా తహసీల్దారు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైరా మున్సిపాలిటీ వార్డు అభ్యర్థుల బీ-పామ్ పరిశీలన, స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ ప్రతాలు, బీ-ఫామ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో కలిసి పని చేసి మన జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగే విధంగా అందరు కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికలకు కేటాయించిన అధికారులందరు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల తర్వాత ఉపసంహరణ, రాజకీయ పార్టీ ల బీ-ఫామ్ పరిశీలన చాలా ముఖ్యమైన అంశమని వివరించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని, నామినేషన్ల అప్పీళ్ళ పరిష్కారం, బీ-ఫామ్ లేని అభ్యర్దులు స్వతంత్ర అభ్యర్థులు గా ప్రకటన, గుర్తుల కేటాయింపు పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఏలాంటి తొందరపాటు లేకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ గురులింగం, ఎంపీడీవో తేజావత్ సక్రియ, ఎంఈఓ వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ సీఐ భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిటీ



ఉప్పల్, ఫిబ్రవరి 3(విజన్ అంంధ్):ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులందరూ మంగళవారం ఉప్పల్ సీఐ కె.భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ భాస్కర్ నూతన కమిటీ సభ్యులను అభినందించి, మీడియా క్లబ్‌కు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు తమను తాము పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి, ఎస్ఐలు చిరంజీవి, మధు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ అకాడమీలు




ఖమ్మం ఆర్సి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు వంకాయల. రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఖమ్మం నగర కేంద్రంలో రోజుకో కొత్త పేర్లతో పుట్టగొడుగుల్లాగా మెడికల్ కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయని అకాడమీ ల పేరుతో ఇరుకు గదుల్లో విద్యార్థులను ఉంచుతూ కనీస సదుపాయాలు సౌకర్యాలు ఏమీ లేకున్నా అకాడమీలు నడిపిస్తున్న అధికారులకు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సంబంధించిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ కాలాన్ని వెల్లబుచ్చుతుంది కానీ ఎలాంటి చర్యలు తీసుకునేటువంటి పరిస్థితి లేదని అన్నారు. కోచింగ్ సెంటర్లే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా బైపీసీ ఎంపీసీ రెగ్యులర్ అడ్మిషన్లను కూడా తీసుకొని పరీక్షల సమయంలో విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తున్నారని తెలియజేశారు. ఎవరైతే అనుమతులు లేకుండా జ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మెడికల్ కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారో వారి పైన క్రిమినల్ కేసులను బనాయించి ఆ యొక్క కోచింగ్ సెంటర్లను రద్దు చేయాలని తెలిపారు. లేనియెడల భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పర్మిషన్ లేని మెడికల్ అకాడమీలు కోచింగ్ సెంటర్ల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సంగీత, సాత్విక, జిల్లా కమిటీ సభ్యులు త్రినాథ్,సుశాంత్, భాను శ్రీకర్, లోకేష్, సింధు, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య




మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 03,(విజన్ ఆంధ్ర)10వ తరగతి చదువుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎ. టి. డి. ఓ. సురేష్, టి.ఎన్.జి.ఓ.స్ ప్రతినిధి గడియారం శ్రీహరి, మానసిక వైద్య నిపుణులు సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఇష్టంతో చదివి, పట్టుదలతో సాధించి ఉన్నత స్థానాలలో నిలవాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రేరణ-అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే మెలకువలను పాటించి, అన్ని సబ్జెక్టులలో 100 శాతం మార్కులు సాధించాలని, వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి ధర్మానంద్ గౌడ్, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు, వృద్ధులకు అనుకూలంగా స్కూటీ రైడ్స్

### -రాపిడో సహ సంస్థాపకుడు పవన్ గుంటుపల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : దేశంలోనే అతిపెద్ద, అందుబాటు ధరల మొబిలిటీ ప్లాట్‌ఫామ్ గుర్తింపు పొందిన రాపిడో, హైదరాబాద్లో తన స్కూటీ కేటగిరీకి విశేష స్పందన లభిస్తున్నట్లు రాపిడో సహ సంస్థాపకుడు పవన్ గుంటుపల్లి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలో మహిళలు, వృద్ధులకు సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణంగా స్కూటీ రైడ్లు వేగంగా విస్తరిస్తున్నాయని అన్నారు. గత ఆరు నెలల్లో హైదరాబాద్ లో స్కూటీ రైడ్లు 64 వేల నుంచి 11.3 లక్షలకు పెరిగాయన్నారు. ఇది దాదాపు 18 రెట్ల పెరుగుదల అని, ప్రస్తుతం నగరంలో రోజుకు సగటున 50 వేల స్కూటీ రైడ్లు పూర్తి అవుతున్నాయని అన్నారు. ఈ సంఖ్యతో రాపిడోలో అత్యంత వేగంగా ఎదుగుతున్న కేటగిరీల్లో స్కూటీ ఒకటిగా నిలిచిందని తెలిపారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులకు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గోదుమల రాజు ఘన సత్కారం



ఉప్పల్, ఫిబ్రవరి3(విజన్ ఆంధ్ర):ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులు ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గోదుమల రాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గోదుమల రాజు విలేకరులను శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గోదుమల రాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్న విలేకరుల సేవలు అభినందనీయమని అన్నారు. సమాజ అభివృద్ధిలో మీడియా మిత్రుల పాత్ర ఎంతో ముఖ్యమని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాహిత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో విలేకరులతో సమన్వయంతో ముందుకు సాగుతామని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# సబ్సిడీల కోత




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర ): ప్రభుత్వం బడ్జెట్‌లో వంటగ్యాస్, ఎరువుల సబ్సిడీలకు కోత విధించడంతోపాటు ప్రజా పంపిణీ వ్యవస్థ, పసల్ బీమా యోజన, కేంద్ర విద్యా సంస్థలకు కేటాయింపులు తగ్గించింది. వంట గ్యాస్ సబ్సిడీకి భారీగా కోత పెట్టారు. 2025-26 బడ్జెట్‌లో రూ.15,120.51 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.11,084.51 కోట్లకు తగ్గించారు. కొత్తగా తీసుకొచ్చిన విబి-జిఆర్ఎఎంజికి రూ.95,692.31 కోట్లు కేటాయించారు. గతంలో ఉన్న ఎంజిఎన్ఆర్ఈజిఎకి గత బడ్జెట్‌లో రూ.88 వేల కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లకు తగ్గించారు. ప్రజాపంపిణీ వ్యవస్థపైనా దాడి ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి పిఎంజికెఎవైకి గత బడ్జెట్‌లో రూ.2,27,753.65 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.2,27,429 కోట్లకు తగ్గించారు. పంచదారకు సంబంధించి గత బడ్జెట్ లో రూ.400 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ లో రూ.200 కోట్లకు తగ్గించారు. ఉన్నత విద్యా రంగంలో ఐఐఎస్ఈఆర్ లకు కేటాయింపుల్లో కోత విధించారు.

2024-25లో రూ.1,457.67 కోట్లు కేటాయించగా, 2025-26లో రూ.1,335 కోట్లు కేటాయించారు. ప్రస్తుత బడ్జెట్ లో రూ.1,296.12 కోట్లకు కేటాయింపులు తగ్గించారు. ఐఐఎస్ లకు కేటాయింపుల్లో కోత విధించారు. 2025-26లో రూ. 892 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.838.76 కోట్లకు తగ్గించారు.

కేంద్ర సాంస్కృతిక పథకాలు, ప్రాజెక్టులకు కోత

కేంద్ర సాంస్కృతిక పథకాలు, ప్రాజెక్టులకు కేటాయింపుల్లో కోత విధించారు. 2025-26లో రూ.827.53 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.596.39 కోట్లకు తగ్గించారు. మెట్రో ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించారు. 2025-26 బడ్జెట్ లో రూ.5,930.14 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ లో రూ.4,068.80 కోట్లు కేటాయించారు. స్మార్ట్ సిటీ మిషన్ కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

# రైతులకు నష్టం కలిగించే చర్యలను నివారించాలి



ఖమ్మం ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర ): అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కార్యదర్శి రైతుల ప్రయోజనాల కంటే వ్యాపారుల ప్రయోజనాలకే ఉపయోగపడు తున్నాడు రైతులపై తక్షణమే పూనుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరావు డిమాండ్ చేశారు వ్యవసాయ మార్కెట్లో గన్ని సంచులు రైతులు బహిరంగ మాటలో 80 నుంచి 90 రూపాయలకు కొనుగోలు చేసి మిర్చి పత్తి నింపుకొని మార్కెట్ కి తీసుకొస్తున్నారు మార్కెట్లో కమిషనర్లు కొనుగోలుదారులు రైతులకు 20 రూపాయల చెల్లిస్తున్నారు కింటా పత్తి మించిన రైతులు సుమారు వంద రూపాయలు నష్టపోతున్నారు ఈ నష్టాన్ని నివారించాలని ఆరు నెలల క్రితం రైతు సంఘాల విన్నపం మేరకు రైతులు వ్యాపారుల సమావేశాన్ని మార్కెట్ కార్యదర్శి చైర్మన్ నిర్వహించినారు రైతాంగానికి కనీసం గన్నేసంచికి 50 నుంచి 60 రూపాయల వరకైనా వ్యాపారుల నుండి ఇప్పిస్తామని వాగ్దానం చేసినారు కానీ పత్తి సీజన్ అయిపోయింది మిర్చి సీజన్ అయిపోయింది నేటికీ రైతాంగానికి ఇప్పించటంలో పూర్తి నిర్లక్ష్యం వహించినారు మిర్చి కొనుగోలుదారులు కమిషన్ ఏజెంట్లు సిండికేట్గా ఏర్పడి జెండా పాట కంటే కొనుగోలుకు మధ్య అధిక వ్యత్యాసంతో కొనుగోలు చేస్తున్నారు క్వింటాకు 5000 నుండి 6000 తేడాతో కొనుగోలు చేస్తున్నారు సిండికేట్గా ఏర్పడిన వ్యాపారు లైసెన్స్ ను కమిషన్ ద్వారా లైసెన్స్ ను రద్దు చేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కోల్డ్ స్టోరేజ్ యజమానులు రైతాంగ మిర్చీని కాకుండా వ్యాపారులు మిర్చిని మాత్రమే నిల్వ చేస్తున్నారు రైతులకు మార్కెట్లో సరైన ధర రానప్పుడు కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేయాలంటే ఖాళీ లేవని చెబుతున్నారు దాంతో రైతులు తక్కువ ధరకే తమ ఉత్పత్తులని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమాన్యం సిండికేట్ ఫలితంగానే వారు ఈ విధంగా వివరిస్తున్నారు ఈ చర్యలను తక్షణమే నివారించాలి కోల్డ్ స్టోరేజీ దగ్గర రైతు సరుకు దిగుమతి చేయటానికి హమాలీ చార్జీలు అధికంగా వసూలు చేస్తున్నారు మార్కెట్లో దిగుమతికి ఎంత చార్జీలు అయితే వసూలు చేస్తున్నారు రైతులు కోల్డ్ స్టోరేజ్ దగ్గర దిగుమతి చేస్తే అంతే అమాలిచార్జి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మార్కెట్ అధికారులు వ్యాపారుల ప్రయోజనాల కోసం కాకుండా రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు కమ కమిటీ నాగేశ్వరరావు గుగులోతు తేజ నాయక్ సహాయ కార్యదర్శిలు పాశం అప్పారావు కుర్ర వెంకన్న నాయకులు శంకర్ మరియు వివిధ గ్రామాలకు చెందిన రైతాంగం పాల్గొన్నారు

# అదుపు లేని కామ కోరికలతో కనుమరుగవుతున్న మానవ సంబంధాలు

**కుటుంబ విలువలు లేని జీవన విధానం పెను ప్రమాదానికి కారణం కాబోతుంది?**

**తరాల శివ చరణ్ నాయుడు.**



విజన్ ఆంధ్ర (3)హైదరాబాద్ : మానవునిలో శారీరక వాంఛలు ప్రకృతి ధర్మం, శారీరక వాంఛలను అదుపులో ఉంచుకో గల సామర్థ్యం కూడా మనిషి ఎదుగుదలకు కారణమవుతాయి, స్త్రీ పురుషుల సంభోగ కలయిక అనేది వివాహ వ్యవస్థ ద్వారానే జరగాలి అనేది మనకు తరతరాలుగా వస్తున్న ఆచారం, అదే కుటుంభ వ్యవస్థకు మూలం, ఇది ప్రకృతి స్త్రీ పురుష సంభోగం అనేది రేపటి తరాల పునరుఉత్పత్తికి తోడ్పడుతుంది, సృష్టి కర్తకు మానవ సంభోగ కలయిక అనేది ఏజీవి అయినా తమ ప్రతి బింబాలను చూసుకొను వాంఛ సహజ సృష్టి రీతి, దీనికి వివాహం ఒక న్యాయ సమ్మతమైన స్త్రీ పురుషుల కలయికచే వారి సంతానం జీవించాలని వార్యక్య కాలమున తమను పోషించు వారని విశ్వాసము కలిగి ఉంటుంది, ఇదొక కాలచక్ర భ్రమణం కొన్ని తప్పుని కారణములు వలన వ్యక్తిగత ఆధ్యాత్మిక మార్గ ఎంపిక వలన కొంత మంది స్త్రీ పురుషులు పెళ్లి సమాజ కుటుంభ వ్యవస్థ వంటి వాటికి దూరము పాటిస్తున్నారు, కానీ నేటి కాలంలో మానవుల్లో పెరిగిన మితిమీరిన సంపాద తమ వక్రబుద్ధికి. ఒక కారణమైతే, చిన్నతనం నుండే, విలాస వంతమైన జీవితానికి అలవాటు పడటం ఓ కారణం అవుతుంది, నేటి ఎదిగే పిల్లల్లో సామాజిక బాధ్యతలు మర్చిపోయి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమవుతున్న కొన్ని అశ్లీల చిత్రాలకు ఆకర్షితులు అవుతు ఘోరమైన ప్రవర్తన కలిగి ఎంత నీచలకైన ఒడిగడుతున్నారు, మనిషి అనేవాడు జంతువుల నుండి వేరు చేసే ఒకే ఒక లక్షణం ఆలోచనలలో పరిణితి, అది ఒక పద్ధతి లో జీవనం గడపటం ద్వారా వస్తుంది కానీ, నేటి కాలంలో కుటుంబ విలువలు లేని జీవన విధానం, పెను ప్రమాదానికి కారణం కాబోతుంది

## 2 గంటల్లో హైదరాబాద్ నుంచి బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్‌కు కేంద్రం ఫోకస్




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర ): హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య ప్రయాణ సమయాన్ని కేవలం 2 గంటలకు తగ్గించేలా హైస్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ ప్రాజెక్ట్ అమలులోకి వస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య ఆర్థిక, వాణిజ్య, ఆరోగ్య పర్యాటక రంగాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ రైళ్లు దక్షిణ భారత రాష్ట్రాలకు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కారిడార్ ద్వారా ఐటీ, పరిశ్రమలు, మెడికల్ టూరిజం, ఎడ్యుకేషన్ రంగాలకు ఊతం లభిస్తుందని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్-బెంగళూరు మధ్య రైలు ప్రయాణం 8 నుంచి 10 గంటల సమయం పడుతుండగా, హైస్పీడ్ రైలు ప్రారంభమైతే అది 2 గంటలకే పరిమితం అవుతుందని వివరించారు. ప్రాజెక్ట్ అమలుకు సంబంధించి సాంకేతిక సాధ్యత అధ్యయనాలు, రూట్ మ్యాపింగ్, భూసేకరణ వంటి అంశాలపై కేంద్ర రైల్వే శాఖ ప్రాథమిక స్థాయిలో పరిశీలనలు చేస్తున్నట్లు సమాచారం. ఈ కారిడార్ నిర్మాణం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా పెద్దపీట పడుతుందని అధికారులు భావిస్తున్నారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ అమలు అయితే దక్షిణ భారత నగరాల మధ్య ప్రయాణ సౌలభ్యం పెరిగి, పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మధ్య వాణిజ్య, పర్యాటక, వైద్య రంగాల్లో కొత్త అవకాశాలు తెరుచుకునే అవకాశముంది.

## వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో సమర శంఖం పూరించిన గిరన్న

### బీ ఆర్ ఎస్ గెలుపుతో మున్సిపాలిటీలు అభివృద్ధి

### వైరా మున్సిపాలిటీ ప్రచారంలో లాకావత్ గిరిబాబు





జూలూరుపాడు ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల స్థానిక వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సి పి ఎం పార్టీ అభ్యర్థిని గుడిమెట్ల రజిత కు మద్దతుగా ప్రచారంలో సమర శంఖం పూరించిన వైరా నియోజకవర్గ బీ ఆర్ ఎస్ నాయకులు లకవత్ గిరి బాబు స్థానిక బీఆర్ఎస్ పార్టీ, సీపీఎం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ పాలనలో సహకారంతోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది అని ఆయన అన్నారు. మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ పార్టీ 25 నెలల్లో 25 పైసల వంతు పని కూడా చేయలేదు. మళ్లీ మున్సిపాలిటీలో అభివృద్ధి చెందాలంటే బీ ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సీపీఎం పార్టీ అభ్యర్థి గుడిమెట్ల రజిత సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి. తద్వారా వైరా మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుంది. అని కాంగ్రెస్తో ఒరిగేది ఏమీ లేదు అంటూ ప్రచారంలో సాగిపోయారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మరియు సీపీఎం పార్టీ నాయకులు మద్దెల రవి, గుడిమెట్ల మోహన్ రావు విలాసగరం నరేష్, సుంకర ఉదయ్ భాస్కర్, అప్పారావు, రమణ మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫోటో వీడియో గ్రాఫి సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ పోతు వేణుగోపాల్



జన్నారం, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : ఫోటో వీడియో గ్రాఫి సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీగా పోతు వేణుగోపాల్ ఎన్నికైయ్యారు. మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించినఫోటో వీడియో గ్రాఫి జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు అప్పాసు రామన్న జన్నారం మండలంలోని చింతలపల్లె గ్రామానికి చెందిన పోతు వేణుగోపాల్ ను ఫోటో వీడియో గ్రాఫి సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమించారు. ఈ సంద ర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన జిల్లా కార్య వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభి వృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అ న్నారు. అనంతరం ఆయనను జన్నారం మండల అధ్యక్షులు ధుమల్ల ప్రశాంత్ శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు ఆటకెక్కించారు

## మరోసారి గులాబీ జెండా ఎగరేస్తాం

## లింగాల కమల్ రాజు



మధిర ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)రానున్న ఎన్నికల్లో మధిర మున్సిపాలిటీ పై మరోసారి గులాబీ జెండా ఎగరేస్తామని మాజీ జడ్పీ చైర్మన్, బీ.ఆర్.యస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు దీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మధిర లో హ్యాట్రిక్ విజయం బీ.ఆర్.యస్ పార్టీకి రావడం ఖాయమన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, మధిర మున్సిపాలిటీ లో కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులే బీ.ఆర్.యస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనలో మధిర పట్టణం లో అభివృద్ధి కన్నా విధ్వంసం ఎక్కువగా జరిగిందన్నారు. పట్టణం లో మంచిగా ఉన్న సీసీ రోడ్లను అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పేరుతో నాశనం చేశారని దానికి ఒక ముగింపు అనేది లేకుండా చేసారన్నారు. బీ.ఆర్.యస్ ప్రభుత్వం లో మధిర ప్రజలకు ట్యాంక్ బండ్ తో పాటుగా పార్కులు, ఓపెన్ జిమ్ సెంటర్లను, ఇండోర్ స్టేడియం లాంటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. పాత కూరగాయల మార్కెట్ వద్ద అన్ని హంగులతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం విద్యుత్ కోతలతో ఎప్పుడు కరెంట్ వస్తుందో పోతుందో తెలియని పరిస్థితుల నుండి మధిర ప్రజలను బయటపడేసేందుకు నూతన సబ్ స్టేషన్లను ఏర్పాటు తో పాటుగా ఉన్న సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేశామన్నారు. ఎండాకాలం వస్తే పట్టణం లో బోరుబావుల్లో నీళ్లు ఉండేవి కాదని అ సమయం లో ట్యాంకర్లతో నీటిని సరపరా చేసుకునే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితి లేకుండా మధిర శివాలయం వద్ద ఏటి మీద కాజ్ వే ఏర్పాటు చేసి పట్టణం లో నీటి ఎద్దడి లేకుండా చేశామన్నారు. పట్టణం లో డివైడర్ నిర్మాణం తో పాటుగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి మధిర ప్రతిష్టను పెంచడం జరిగిందన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పట్టణం లో కోట్లాది రూపాయలతో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. పట్టణం లో పరిశుభ్రత విషయం లో ఎక్కడ వెనుకడుగు వేయకుండా ప్రత్యేక వాహనాలు , సిబ్బందిని మున్సిపాలిటీ కి కేటాయించి ప్రతి రోజు పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. భట్టి మధిర ప్రజలకు ఉపయోగపడే ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేసింది లేదని, మధిర ప్రజల ఓట్లతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నడూ లేనిది కేవలం మున్సిపల్ ఎన్నికల సమయం లో ఎందుకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అంటూ హడావుడి చేస్తున్నారని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అటకెక్కించారని విమర్శించారు. మధిర పట్టణం లో పేదలకు ఎందుకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదని, ప్రతి వార్డులో ఉన్న పేదలకు 100 ఇల్లు ఇచ్చే ఓట్లు అడగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని డ్రామాలు వేసిన మధిర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలోనే గర్భస్థ ప్రసవాలుజరిగేలా వైద్యాధికారులందరు చూడాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా (ప్రతినిధి ఆంధ్ర)03 ఫిబ్రవరి జిల్లాలో గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా ప్రతి ఒక్కరు పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది ఎఎన్ఎం లను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు. మార్కుక్ మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులు తనికి చేశారు. ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆరా తీశారు. వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయవేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఆయా గ్రామాల్లోని గర్భస్థ మహిళల ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చెయ్యాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు ఏ ఎన్ ఎం లను ఆదేశించారు. అన్ని జిల్లా జనరల్ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలుకల్పించాలని ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డాక్టర్ మరియు సిబ్బంది పైనయాక్షన్తీసుకోవాల్సిందిగా డి ఎం అండ్ ఎచ్ ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు

# పోర్టబుల్ ఎక్స్‌రేతో టీబీ నియంత్రణకు తొలి అడుగు

సత్తుపల్లి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)టీబీ వ్యాధి తీవ్రతను తగ్గించి, వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతో తొలిసారిగా పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రం ద్వారా టీబీ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు పిహెచ్ సి వైద్యులు డా.అన్వేష్ తెలిపారు. గతంలో శాంపిల్స్ తీసుకుని ఎక్స్‌రే కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయడం వల్ల చాలా మంది పరీక్షలకు హాజరుకాక వ్యాధి తీవ్రత పెరిగి, పక్కవారికి వ్యాప్తి చెందే ప్రమాదం ఉండేదని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఇప్పుడు క్యాంప్‌లోనే ఎక్స్‌రే సౌకర్యం కల్పించడం ద్వారా వ్యాధిని త్వరగా గుర్తించి, వెంటనే మందులు అందించడంతో ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. మంగళవారం మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో డిటిసిఓ డా. సుబ్బారావు పర్యవేక్షణలో, గంగారం పిహెచ్ సి డా. అన్వేష్ ఆధ్వర్యంలో జిల్లాలోనే తొలి టీబీ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 60 మంది పెద్దలు, 20 మంది చిన్నపిల్లలకు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులకు ప్రత్యేక పరీక్షలు చేపట్టారు. మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పోషకాహార లోపం ఉన్న చిన్నారులను క్యాంప్‌కు తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రామారావు, ఏఎన్ఎం నాగమణి, హెల్త్ అసిస్టెంట్ విజయ్, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలు, సిడిపిఓ మొహదున్నీసా బేగం, సూపర్‌వైజర్లు రజని, మహాలక్ష్మి, గంగాజలం, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి ,విజయమ్మ, మంగతాయారు, షకీనా బేగం, తదితరులు పాల్గొన్నారు

# గుర్తుల కేటాయింపులో పొరపాట్లకు తావివ్వొద్దు

## నిబంధనల ప్రకారం అభ్యర్థులకు గుర్తులను కేటాయించాలి

### తెలుగు అక్షర క్రమం ఆధారంగానే అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండేలా చూసుకోవాలి,

### నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 03మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులను అభ్యర్థుల పేర్లలోని తెలుగు అక్షరమాల క్రమానుసారంగా కేటాయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మంగళవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా, వార్డుల వారీగా దాఖలైన నామినేషన్ల ఆధారంగా రూపొందించిన అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కలెక్టర్‌కు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థుల పేర్ల ఆధారంగా తెలుగు అక్షరమాల క్రమంలో తయారు చేసిన జాబితాలను, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తుల కేటాయింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నామినేషన్ ఉపసంహరణ, గుర్తుల కేటాయింపుపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా హాజరై ఉపసంహరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతినిధి లేదా ఏజెంట్ ద్వారా ఉపసంహరణ పత్రాలు అందజేసిన సందర్భంలో తప్పనిసరిగా సంబంధిత అభ్యర్థికి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవడంతో పాటు పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల అధికారిక బీ–ఫారమ్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆయా పార్టీలు మొదటగా వెల్లడించిన ఫారం––ఏ ఆధారంగానే బీ–ఫారమ్‌లుసమర్పించబడ్డాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఎన్నికల విధులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితా రాణి, వివిధ వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# జాతీయ హాకీ పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ విద్యార్థి ప్రతిభ..



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)ఎస్ జీఎఫ్ ఐ 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ విద్యార్థి యూసుఫ్ ప్రతిభ కనబర్చారు. జనవరి 27 వ తేదీ నుంచి 31 వరకు డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిట్రసీ ఝార్ఖండ్ ఆధ్వర్యంలో నేషనల్ హాకీ గేమ్స్ బాయ్స్ అండర్ 17 పోటీలు ఝార్ఖండ్ రాష్ట్రం రాంచిలో జరిగాయి. పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సయ్యద్ యూసుఫ్ నేహాల్ పాల్గొని ప్రతిభ కనబర్చి, నిర్వాహకుల నుంచి అభినందనలు పొందారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో యూసుఫ్ కు పార్టి సిపేషన్ సర్టిఫికెట్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంకీర్తనారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి యూసుఫ్ తెలంగాణ తరఫున జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ కు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమన్నారు. అతడికి శిక్షణ ఇచ్చి ప్రతిభను వెలికి తీసిన పీఈటీలకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి వరంగల్ కు, తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు చింత శ్రీనివాస్ గౌడ్

హుజురాబాద్ : ఫిబ్రవరి 3 మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తుంది.తాజాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణలేదని,ఎమ్మెల్యే అనాలోచిత నిర్ణయాలకు విసుగు చెందామని,ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభివృద్ధికోసం నిధులు కేటాయించిందని,తద్వారా మున్సిపల్ ల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -03(విజన్ ఆంధ్ర)పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు. మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం, కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్డుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దపెట్టి బోధన అందించాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేషు బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క--సారలమ్మ జాతరపై అనుచిత వ్యాఖ్యలు

## టీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో నిర్వహించిన సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా టీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వరంగల్, హనుమకొండ జిల్లాల మైనారిటీ నాయకులు సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట తీవ్ర ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, కలెక్టరేట్‌ను ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మైనారిటీ నాయకుల ఆగ్రహం, ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లాహ్ బేగ్ మాట్లాడుతూ, సమ్మక్క--సారలమ్మ జాతరలో గద్దపైకి అమ్మవారు రాకముందే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కుటుంబంతో కలిసి గద్దపైకి ఎక్కడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరను శాంతియుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు ప్రోటోకాల్ ప్రకారం రావాలని కోరినప్పటికీ, ఆ సూచనలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే హుజురాబాద్ రహదారిపై కూర్చొని కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై వివాదాస్పదమైన, అవమానకర వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలు ముస్లిం మైనారిటీల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, అవి పూర్తిగా అనుచితమైనవని ఆయన అన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అగౌరవపరిచేలా, ఉద్దేశపూర్వకంగా విద్వేష భావంతో మాట్లాడినందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు.అలాగే టీఆర్ఎస్ పార్టీ ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో తన గెలుపులో మైనారిటీ ఓట్లు కీలక పాత్ర పోషించాయని మర్చిపోయి ఈ విధంగా వ్యవహరించడం బాధాకరమని వ్యాఖ్యానించారు.అనంతరం జిల్లా మైనారిటీ వైస్ ఛైర్మన్ ఏం.ఏ. షబ్బీర్ (తబ్బు) మాట్లాడుతూ,బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ప్రజల కోసం పోరాడాల్సిన నాయకుడు, ప్రజా భద్రత బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీస్ కమిషనర్‌పై ఈ స్థాయిలో కోపం చూపించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే పదవికి అనర్హుడని పేర్కొంటూ, టీఆర్ఎస్ పార్టీ నుంచి వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పోలీస్ ఫిర్యాదు ఈ ఘటనపై పాడి కౌశిక్ రెడ్డిపై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మైనారిటీ నాయకులు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లాహ్ బేగ్, జిల్లా మైనారిటీ వైస్ ఛైర్మన్లు ఏం.ఎ. షబ్బీర్ (తబ్బు), ఎం.డి. బాఖి, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీలు వహీద్, బిలాల్ (బబ్లూ), మైనారిటీ నాయకులు ఎం.డి. షాకీర్, డా. అక్బర్ షేక్, కాంగ్రెస్ నాయకులు ఎం.డి. సమద్, అబ్దుల్ సమీ, వహీద్, ఎం.డి. సజ్జా, అబ్దుల్ ఆసిమ్, సయ్యద్ అథర్, ముస్లిం మైనారిటీ కుల పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించిన జిల్లా కలెక్టర

సిద్దిపేట జిల్లా ప్రతినిధి03 ఫిబ్రవరి మార్కుక్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, క్యారెట్ కూర, పప్పు, సాంబారు లను తనికి చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం సరుకులు అందించారా అని ఆరా తీశారు. కొలత ప్రకారం ఇచ్చిన కూరగాయలు చేసిన వంటకు అస్సలు పొంతనే లేదని ఎస్ఓ పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. రిజిస్టర్లో రాయకుండా ఇష్టానుసారంగా కూరగాయకు సరుకులు అందిస్తారా అని మండిపడ్డారు. ఏదో వంట మొక్కుబడిగా ఎంతో కొంత అన్నం కూరలు చేసి పిల్లలకు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట చేయలేదని రిజిస్టర్ రాయనందుకు గాను ఎస్ ఓపైనయాక్షన్తీసుకోవాల్సిందిగా డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. తరుచు కేజీబీవి నీ విసిట్ చెయ్యాలని ఏం ఈ ఓ ను ఆదేశించారు. రోజు మెనూ పాటిస్తూ విద్యార్థులకు రుచికరంగా వండాలని వంటసిబ్బందినిఆదేశించారు. విద్యార్థులకు మరల ఆహారం వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలని విధుల్లో నిర్లక్ష్యం ప్రతి ఒక్కరి పైన యాక్షన్ తప్పదని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు

## మంత్రి పొంగులేటికి బత్తుల సోమయ్య వినతి పత్రం

ఖమ్మం, ఫిబ్రవరి 03 ( విజన్ ఆంధ్ర) స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పెట్టుకొని.., పనిచేసిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రెవెన్యూ, గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం మంగళవారం సమర్పించారు. ముందుగా ఇచ్చిన సమాచారం మేరకే సుమారు వంద మంది తెలంగాణ ఉద్యమకారులు చేతిలో ప్ల కార్డులు పట్టుకుని, నెత్తిన గాంధీ టోపీలు పెట్టుకుని.., జై తెలంగాణ నినాదాలతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డుకు చేరుకున్నారు. ఉద్యమకారులను నివారించేందుకు పోలీసులు చూసినప్పటి.., తాము ముందుగా సమాచారం ఇచ్చాకే మంత్రిని కలిసేందుకు వచ్చామని ఉద్యమకారులు బదులు చెప్పారు. అక్కడికి చేరుకున్న మంత్రి పొంగులేటిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పక ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. తొలి, మలి దశ ఉద్యమంలో ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే.. పదేళ్లపాటు అధికారంలో ఉన్న ఉద్యమ పార్టీ ఉద్యమకారుల ఆశయాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఉద్యమకారులను కూరలో కరివేపాకు లాగా తీసిపడేసాడని ఆరోపించారు. కెసిఆర్ చెప్పుడు మాటలు విని ఉద్యమకారులను దూరం పెట్టాడని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ కూడా నడవవద్దని మంత్రి పొంగులేటికి బత్తుల విన్నవించారు. రెండేళ్ల క్రితం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాటను నిలబెట్టుకోవాలని సోమయ్య కోరారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులు ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. దీనికి మంత్రి పొంగులేటి స్పందించి అతి త్వరలోనే ఉద్యమకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిపించి, సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమకారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి కోరారు. అందుకు ప్రతిగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఉద్యమకారులు, నిరుద్యోగులు, మేధావులు, అమరవీరుల కుటుంబాలు ముకుమ్మడిగా తెలంగాణ ఇచ్చిన తల్లిసోనియమ్మ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని బత్తుల సోమయ్య విజ్ఞప్తి చేశారు.

# గూడెం లో టికెట్ల లొల్లి

## ఫామ్‌ల గందరగోళంతో పార్టీలో చిచ్చు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 04 మున్సిపల్ ఎన్నికల వేళ కొత్తగూడెం రాజకీయాల్లో టికెట్ల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది.చివరి నిమిషంలో బీ--ఫామ్‌లు చేతికందడంతో అనేక డివిజన్లలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పక్కనబెట్టి,రాజకీయంగా పరిచయం లేని బయటి వారికి టికెట్లు కేటాయించడం పార్టీ శ్రేణుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. పోరాటం చేసింది మేము ఫలితం పొందేది మరెవరో అనే ప్రశ్నలు కార్యకర్తల నోట వినిపిస్తున్నాయి. టికెట్ల కేటాయింపులో సరైన సంప్రదింపులు లేకపోవడం,చివరి క్షణంలో తీసుకున్న నిర్ణయాలు పార్టీ బలాన్ని దెబ్బతీస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విధానం కొనసాగితే క్షేత్రస్థాయిలో ప్రచారం మందగించే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టికెట్ల లొల్లి కారణంగా కొన్నిచోట్ల బహిరంగ అసంతృప్తి,లోపల లోపల విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నికల సమరానికి ముందే పార్టీలో ఏర్పడిన ఈ చిచ్చు ఎలా చల్లారుతుందో చూడాల్సి ఉంది.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

## సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 03,(విజన్ ఆంధ్ర)ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ అధికారి యువరాజ్ మార్మాట్ తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలు (బాలికలు), లక్షెట్టిపేట, జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు( బాలూరు) లను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనం, ఇతర సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు, మెనూ ప్రకారం భోజనం పంపిణీ, ఆహారం రుచి, మెనూ అమలు వివరాలు తెలుసుకొని, తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు వండిన ఆహారం రుచిని తెలుసుకొని, కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి, ఆరోగ్య కార్యకర్తలతో లతో ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ పని తీరుపై ఆరా తీశారు. పల్స్ యాప్ పై ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్, సంక్షేమ అధికారి, కామాటీ, వంట పని వారు, పారిశుద్ధ్య, మల్టీపర్పస్ వర్కర్లకు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, దోమల వలన



వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిల్డ్ ప్రోగ్రామ్ ఐదవ ఎడిషన్ కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న బోయింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : బోయింగ్(ఎన్ వైఎస్ఈ : బిఎ) తన బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్ షిప్ డెవలప్ మెంట్(బిల్డ్) కార్యక్రమం యొక్క ఐదవ ఎడిషన్(2025-26) కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బోయింగ్ సంస్థ ఇండియా అండ్ సౌత్ ఆసియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థ స్టేట్ అడ్వకేసీ అండ్ గ్లోబల్ ఎంగేజ్మెంట్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ బిల్ మెక్లెరీ ఆయన మాట్లాడుతూ శతాబ్దానికి పైగా బోయింగ్ ప్రపంచ అంతరిక్ష రంగంలోని ఆవిష్కరణలకు నాయకత్వం వహిస్తూ ధైర్యమైన ఆలోచనలను జీవితాలను ప్రభావితం చేసే పరిష్కారాలుగా మార్చిందన్నారు. దీని ద్వారా దేశంలోని విద్యార్థి ఆవిష్కర్తలు, ప్రారంభ దశ స్టార్టప్ లకు మద్దతు ఇవ్వడంలో నిరంతర నిబద్ధతను చాటుకుంతున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు వెబ్ సైట్ : https:// www.boeing.co.in/boeing-in-india/build లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# నల్లగొండలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**5సార్లు నన్ను ఎమ్మెల్యేను చేసిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది**

**నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం**

**నల్లగొండ నా ఇల్లు,నా ప్రాణం.**

**పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోను**

**ప్రతి విద్యార్థిలో నా కొడుకును చూసుకుంటా**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03,(విజన్ ఆంధ్ర)5సార్లు నన్ను ఎమ్మెల్యేను చేసిన నలగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినిమాట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ కార్పొరేషన్ లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీక్ పేరు మీద18 ప్రభుత్వ స్కూళ్లు,కాలేజీలు నిర్మిస్తున్న, నాణ్యమైన మోడల్ స్కూల్స్ గా మారుస్తానని హామీ ఇచ్చారు.నా చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానన్నారు.48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అధిక నిధులు తెస్తానన్నారు.సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేస్తానని చెప్పారు.అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని పేర్కొన్నారు.సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అన్నారు.ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడి సొంతింటి కల నిజం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రతి పక్షాల మాయమాటలు నమ్మకండి,వారికి ఓటు వేస్తే వృధా అవుతాయని తెలిపారు.చేతి గుర్తుకు ఓటు వేస్తే,5ఏళ్ల నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటానని తెలియజేశారు.నేను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదని,అన్ని వర్గాల ప్రజలు నా వాళ్లేనని మంత్రి ఎన్నికల ప్రచారంలో చెప్పారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా



పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున విస్తృత ప్రచారం చేశారు.హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు.మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు.మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.చర్లపల్లి(15)వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు,మర్రిగూడ 14 డివిజన్ అభ్యర్థి బొజ్జ శంకరయ్యకు, అనంతరం 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మామిడి కార్తీక్,27 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్,28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న,29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్,26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ),30 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్ తరపున విస్తృత ప్రచారం కొనసాగించారు.మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్చితే జరిగే లబ్ది,కార్పొరేటర్లు,కొత్త మేయర్ వస్తే జరిగే అభివృద్ధి,సంక్షేమం పై ప్రజలకు వివరించారు.నల్లగొండనే నా ఇల్లు,నా ప్రాణం,నా జీవితమని,పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం" అని మంత్రి పేర్కొన్నారు.పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోననీ,ప్రతి విద్యార్థిలో తన కొడుకును చూసుకుంటా.వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తానని చెప్పారు. అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూకు ,,కాలేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించానని,తన చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని,నల్లగొండను హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని,అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు.సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని,10ఏళ్లు అధికారంలో ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ,ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ,పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.వారికి ఓటు వేస్తే వృధానే అవుతుందని,నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.పిల్లల చదువుకు,వైద్యానికి,ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం చేయమని నా దృష్టికి తెచ్చే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కార్పొరేటర్లను గెలిపించాలన్నారు.తాను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ,అన్ని వర్గాల ప్రజలు తన వాళ్లే నని మంత్రి పునరుద్ఘాటించారు. కులం,మతం బేదం లేకుండా అభివృద్దే లక్ష్యంగా సాగుదామని,అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్,నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మామిడి కార్తీక్,27 డివిజన్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్,28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న,29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్,26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ),30 వ డివిజన్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్,పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రణయ్ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంఆర్పిఎస్ నేతలు

**ప్రజా ఉద్యమాల్లో ముందుండాలని లక్ష్మణ్ మాదిగ సూచన**




ఉప్పల్, ఫిబ్రవరి 3(విజన్ ఆంధ్ర):ప్రజా ఉద్యమాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ మరింత ముందుకు వెళ్లాలని ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తెలిపారు.ప్రణయ్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి మాదిగ,సీనియర్ జర్నలిస్టులు సంతోష్ తదితరులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బాటలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న ప్రణయ్ మాదిగ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా ఉద్యమాలను చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ , సీనియర్ జర్నలిస్ట్ యెల్ల సంతోష్ ,సురేష్ , కందుకూరి ప్రశాంత్, మరియు మేడిపల్లి నివాసకులు కూతాడి సంపత్ , రాజు ,తుడుం శ్రీనివాస్ , బక్కని కుమార్ , శశాంక్ , ప్రశాంత్ మరియు కార్యక్రమంలో ఎం జె ఎఫ్ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్ లో బీజేపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయం

**బీజేపీ జాతీయ కౌన్సిల్సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల**

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 03,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అభ్యర్థుల జాబితాను బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో అపార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మంగళవారం గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మరియు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ని 60 డివిజన్ లకు బీజేపీ కార్పొరేట్ అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ను ప్రజలు గమనిస్తున్నారని, స్థానిక కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో



సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అన్నివిధాలా అభివృద్ధ చేస్తామన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇన్నేళ్లు మున్సిపాలిటీని భ్రష్టు పట్టించ్చారని పేర్కొన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్పొరేషన్ లో మేయర్ పీఠం బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఈ సమావేశంలో బిజెపి గాజుల ముఖేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, అమీరి శెట్టి రాజ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5వ తేదీన ఢిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి జిల్లా 03 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన ఢిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నా పోస్టర్ ఆవిష్కరణ ౹ా=ఖూ ఆధ్వర్యంలో స్థానిక భూపాలపల్లి పాఠశాలలో చేయడం జరిగింది. ఢిల్లీలోని పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 ( 2) ను సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేళ్లలో ఎగ్జామ్ పాస్ కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంను రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. చట్టం లోని నిబంధనలను గూర్చి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సరైనా రీతిలో అవగాహన కల్పించక పోవడం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని తెలిపారు. తీర్పు వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నదని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ విమర్శించారు.. ఇప్పటికైనా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పార్లమెంటు సభ్యులు ,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఫిబ్రవరి 5 లోపల సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి నిబంధనను వెనక్కి తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.. ఈ పార్లమెంటు సమావేశాలలోని టెట్ తప్పనిసరి నిబంధనను ఉపసంహరించేలా విద్య హక్కు చట్టంలో సవరణలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను తెలియజేశారు.

## అంతర్జాతీయ పోటీలకు బధిర విద్యార్థులను సిద్ధం చేయండి

**జిల్లా యంత్రాంగం తరపున సహకరిస్తాం**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**"ఆలిండియా ఓవరాల్ ఛాంపియన్" సాధించిన బధిర విద్యార్థులకు అభినందన**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర)అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సిద్ధం చేయాలని, అందుకు గల అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గత నెల 29 నుండి ఈనెల 1 వరకు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో " ది సైలెంట్ ఒలంపియాడ్ -2026" పేరుతో ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఆల్ ఇండియా ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచారు. మొత్తం 28 మంది బంగారు, వెండి, రజత పతకాలు సాధించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జాతీయ స్థాయిలో బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ చాటారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగే క్రీడా పోటీల్లోనూ ఈ విద్యార్థులు పాల్గొనేందుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలోనూ బధిర విద్యార్థులు రాణించేందుకు సంసిద్ధం చేయాలని, మరింత శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.కమల ఉదయ కుమారి, ఉపాధ్యాయులు జే.తులసీరామ్, కె.శ్రీనివాస్ ఎస్.సుజాత, బి.అఖిల్, ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ జనగణలలో ఓబీసీల కాలం పెట్టకపోవడంతో భగ్గుమన్న బీసీ సంఘాలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 03 ఏప్రిల్ ఒకటి నుంచి జాతి జనగణనలో బీసీ కుల గణన చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర జాతీయ జన గణనలో ఓబిసి కాలం చేర్చకపోవడంపై బీసీ సంఘాలు గెజిట్ పత్రాలను చించితగలబెట్టారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు దన్నోజు అరవింద్ చారి, డాక్టర్ కాళ్ళ నిరంజన్ స్థానిక బీసీ నాయకులతో కలిసి మాట్లాడుతూ 1931లో జరిగిన కులగనన తర్వాత గతేడాది ఏప్రిల్ 30న ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో జనగణనతో పాటు బీసీలకులగణన చేపడతామని పార్లమెంట్ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. జనవరి 22న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ విడుదల చేసిందని 12వ ప్రశ్నలో ఎస్సీన, ఎస్టీన లేదా ఓబీసీన అనే ప్రశ్నావళిలో అని అడిగితే నష్టం ఏముందని ప్రశ్నించారు. ఓబీసీ కాలన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడంతో ఈ దేశంలో ఉన్న70 కోట్ల మంది ఓబీసీలు తమఅస్తిత్వానికికోల్పోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ పదం లేనందున నిరసిస్తూ గెజిట్ పత్రాలను చించి వేసి కాల్చి నిరసన వ్యక్తం చేస్తూ అగ్ర ఆవేశాలకు లోనై ఘాటుగా స్పందించారు. కులగణనపై స్పష్టత ఇవ్వాలని లేకుంటే బీసీ ఓట్లతో గెలిచిన దేశంలో ఉన్న ఓబీసీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 27 మంది ఓబిసి మంత్రులు రాజీనామా



చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి ఓబిసి ఎంపీలు, మంత్రులు స్పందించి గెజిట్లో బీసీ కాలం పొందుపరిచే విధంగా చర్చలు జరపాలని ఈ సందర్భంగా వారిని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్ కార్యచరణ రూపొందించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంభం మల్లేష్ గౌడ్, సత్య శీలా సాగర్ రవీందర్ గౌడ్, శివశంకర్ యాదవ్ కాశన్న యాదవ్ మహిళా అధ్యక్షురాలు రేణుక, నాయకులు శ్రీనివాస్, ఆవుల శ్రీను, సదుర్ల తిరుపతయ్య, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లండన్ ట్రినిటీ కాలేజీలో భద్రాద్రి "శృతిలయ" విద్యార్థుల ఘనవిజయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) శృతిలయ స్కూల్ అఫ్ మ్యూజిక్ 16వ బ్యాచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ప్రపంచ ప్రతిష్టత్మక మైన ట్రినిటీ కాలేజ్ లండన్ నుండి విడుదలైన వెస్టన్ సంగీత వివిధ గ్రేడ్స్ వ్రాత పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాటు 100% పాస్ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు 03-02-2026 న సర్టిఫికెట్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఉ డైరెక్టర్ కే. ఏలియా సలహాదారులు ఎమ్.సత్యనారాయణ రాజు పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అభినందనలను తెలియజేశారు.

## 41 శాతానికి పెరిగిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులు

న్యూఢిల్లీ,: ఫిబ్రవరి 1, 2026న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో 16వ ఆర్థిక కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది. డాక్టర్ అరవింద్ పనగారియా నేతృత్వంలోని ఈ కమిషన్, 2026-31 కాలానికి గాను కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు ఇచ్చే వాటాను, నిధుల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలను వెల్లడించింది. 16వ ఆర్థిక కమిషన్ రాష్ట్రాల వాటాను 41% వద్దే కొనసాగించాలని సిఫార్సు చేసింది. ఇది 15వ ఆర్థిక కమిషన్ నిర్ణయించిన వాటాకు సమానం. అనేక రాష్ట్రాలు తమ వాటాను 50కి పెంచాలని కోరినప్పటికీ, కేంద్రం వద్ద ఉన్న ఆర్థిక వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని కమిషన్ పాత శాతాన్నే కొనసాగించింది. ఒక రాష్ట్రానికి ఎంత వాటా రావాలి అనేది నిర్ణయించడానికి ఈసారి కమిషన్ ఒక సరికొత్త అంశాన్ని చేర్చింది.

# న్యాయస్థానం జారీచేసిన ఆదేశాల్ని పాటించాలి

## తక్షణమే హైకోర్టు ఆదేశాలను పాటించాలని డిమాండ్ చేస్తున్న ఎస్పీ కే సాగర్



భూపాలపల్లి జిల్లా 03 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని అంబేద్కర్ సెంటర్ సిగ్నల్ పాయింట్ వద్ద పక్కన ఉన్నటువంటి సురక్ష హాస్పిటల్ సుమారుగా రెండు నెలల పైబడి నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వాన్ని చట్టాన్ని ఉల్లంఘిస్తూ నైతిక హక్కులు కాపాడకుండా హాస్పిటల్స్ కి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయకుండా పార్కింగ్ మరియు ఫైర్ సేఫ్టీ ఎన్ఓసి మరియు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కావచ్చు మరియు పర్యావరణం క్లియరెన్స్ కావచ్చు మరియు వెంటిలేషన్ ఎమర్జెన్సీ మొదలగు సదుపాయాలేవి ఏర్పాటు చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఉన్నారని నేను సుమారుగా భూపాలపల్లి ఐవీడిఎూ అలాగే జిల్లా కలెక్టర్ అలాగే మున్సిపల్ కమిషనర్ కి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయడం జరిగింది కానీ సదరు అధికారులు నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా కాలయాపన చేస్తున్నారని భావించడం సురక్ష హాస్పిటల్ మరియు ఏ ప్రైవేట్ హాస్పిటల్ పైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని నేను తెలంగాణ రాష్ట్ర న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది నా ఫిర్యాదులపై రాష్ట్ర న్యాయస్థానం పూర్తిగా పరిశీలించి సంతృప్తి చెంది నా ఫిర్యాదులపై తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు ఐవీడిఎూ మరియు మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత ఉన్నత స్థాయి అధికారులకు మూడు వారాలలోపు ఇట్టి ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని చర్యలు ఉండాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే అటు ఆర్డర్ కాపీని రాతపూర్వకంగా ఈరోజు భూపాలపల్లి ఐవీడిఎూ మధుసూదన్ కి రాష్ట్ర న్యాయస్థానం ఆదేశాలను పాటించాలని మర్యాదపూర్వకంగా కలిసి ఆర్డర్ కాపీని అందజేయడం జరిగింది. కావున ఐవీడిఎూ అలాగే జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి తక్షణమే స్పందించి న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాన్ని పాటించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అలాగే భూపాలపల్లి నియోజకవర్గం మరియు జిల్లా ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నాను

# విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

## వినూత్నంగా ఆవిష్కరించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర)విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారుఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు.... పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగినా అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మంచి విషయమని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కోతుల సమస్య-పరిష్కారం వంటి ఎన్నో ఆవిష్కరణలను ఈ విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా రూపొందించారని తెలిపారు. జిల్లాలోని 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించేందుకు, మరిన్ని సైన్స్ ఆవిష్కరణలు రూపొందించేందుకు కరీంనగర్లో జిల్లా సైన్స్ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు అక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు వినియోగ వస్తువులుగా మారి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, యూనిసెఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరిజాశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ హాకీ పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ విద్యార్థి ప్రతిభ

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)ఎస్ జీఎఫ్ ఐ 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ విద్యార్థి యూసుఫ్ ప్రతిభ కనబర్చారు. జనవరి 27 వ తేదీ నుంచి 31 వరకు డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిట్రసీ ఝార్ఖండ్ ఆధ్వర్యంలో నేషనల్ హాకీ గేమ్స్ బాయ్స్ అండర్ 17 పోటీలు ఝార్ఖండ్ రాష్ట్రం రాంచిలో జరిగాయి. పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సయ్యద్ యూసుఫ్ నేహాల్ పాల్గొని ప్రతిభ కనబర్చి, నిర్వాహకుల నుంచి అభినందనలు పొందారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో యూసుఫ్ కు పార్టి సిపేషన్ సర్టిఫికెట్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంకీర్తనారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి యూసుఫ్ తెలంగాణ తరపున జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ కు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమన్నారు. అతడికి శిక్షణ ఇచ్చి ప్రతిభను వెలికి తీసిన పీఈటీలకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి వరంగల్ కు, తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు.

# తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఫిబ్రవరి -03(విజన్ ఆంధ్ర) ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారుఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలిమహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు.

# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి

## ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అభ్యర్థులకు బి ఫారాలు అందజేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం: కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎకూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికలకు సంబంధించి బరిలో ఉన్న అభ్యర్థులకు స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయం లో ఆయన మంగళవారం బి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈనెల 11న జరగనున్న కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ తన అభ్యర్థులను ప్రకటించిందని టిడిపి ప్రజా సంఘాల మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రజాక్షేత్రంలోకి వెళుతుందని చెప్పారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూర్తిగా పార్టీ కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగూడెం కార్పోరేషన్ వ్యాప్తంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యమంత్రి, మంత్రులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నామనే భావన వద్దని, స్థానిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాల్లో భాగంగానే ఈ నిర్ణయానికి వచ్చామన్నారు. గత రెండేళ్లలో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేని కృషి చేశామని, ఎన్నడూ జరగని అభివృద్ధి కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిందని, అనుక్షణం ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నామని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుతో పాల్వంచ పరిధిలో 25నం. తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంత అభివృద్ధి శరవేగం కానుందన్నారు. కార్పోరేషన్ కాకుండా ఆనే శక్తులు కుట్రలు పన్నాయని, వారి కట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ తామిచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం అనతికాలంలోనే కొత్తగూడెం కార్పోరేషను ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, సిపిఐ అభ్యర్థులు గెలవడం ద్వారా కొత్తగూడెం కార్పోరేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుపోనుందని, కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగిరేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం" పై అవగాహనా కార్యక్రమం





హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రామలింగం సూచలను అనుసరించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో వడ్డేపల్లి లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో "అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం" పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి కారణంగా క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి లక్షణాలున్న వారిని వ్యాధి నిర్ధారణ కోసం రిఫరల్ సెంటర్ కి పంపించడం జరుగుతుందని, జిల్లాలో 692 క్యాన్సర్ కేసులను గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం కూడా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలతో పాటు ప్రజలకు వివిధ రకాల క్యాన్సర్ల పై అవగాహన కూడా కలిగించడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం హెచ్పీవీ న్యూఎ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్, ఏం. కవిత పాల్గొని మాట్లాడుతూ మొగవారి లో కంటే ఆడవారి లోనే కాన్సర్ బాధితులు ఎక్కువఉన్నారని వారికీ ఆశ వర్కర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళు తీసుకునే ఆహారం గురించి తెలియజేయాలి మరియు ప్రతి మహిళా ప్రైమరీ హెల్త్ సెంటర్లో కానీ అందుబాటులో ఉన్న ఏ వైద్యశాలలో నైనా తప్పనిసరిగా 6 నెలలకు ఒక్కసారి కాన్సర్ పరీక్షలు చేయించు కోవాలి. ప్రతి 14 నుండి 18 కలిగిన బాలికలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కాన్సర్ వాక్సిన్ ను ప్రతి ప్రభుత్వ వైద్య శాలలో అందుబాటులోకి తీసుకు వచ్చారు దానిని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్, కె. రవి పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యాధికి కారణం మనం తీసుకునే ఆహారం కారణం అవుతుంది కావున ప్రతి మనిషి జంక్ ఫుడ్ కి దూరంగా ఉంది మంచి ఆహారం తీసుకుంటేనే ఈ వ్యాదులనుంచి కాపాడుకోగలుగుతారు అని అంకాజీ స్పెషలిస్ట్ అన్ని వైద్యశాలలో అందుబాటులో ఉన్నారు కాబట్టి వారియొగ్గి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్స్ , ఏ కిరణ్ సింగ్ మరియు కే రవి , డాక్టర్ జి. శ్రీనివాస్ రావు , ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పి మాలిక, మెడికల్ ఆఫీసర్, డి.ఈ.ఏం.ఓ, వి. అశోక్ రెడ్డి , ఆశ వర్కర్లు మరియు ఏ. యెన్. ఎం. ఎస్ పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## కౌన్సిలర్ టికెట్ ఆశించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ రాని ఆశావాహులు అధైర్యపడవద్దని భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటాను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి





భూపాలపల్లి జిల్లా 03 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బండ ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి, బీ--ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..ఆశించిన ప్రతి ఒక్కరికి టికెట్ రావడం సాధ్యం కాదని, సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ విధానంలో అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. టికెట్ రాని వారికి భవిష్యత్తులో పార్టీ నిర్మాణంలో, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నిర్మాణ సంస్థాగత ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఒక తల్లి బిడ్డలాంటిదని, అంతర్గత విభేదాలు పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని, బీసీలకు 52 శాతం టికెట్లు ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీసీల వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. ఆత్మగౌరవ భవనాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. భూపాలపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుని గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు భూములు కేటాయించి రూ. 100 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. పార్టీ శ్రేణులతో చర్చించి, సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడుతూ..భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇప్పటికే రెండు సార్లు గెలిచామని, మూడోసారి కూడా హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, బీఆర్ఎస్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర ) : పదో తరగతి విద్యార్థులు విద్యా ప్రగతిలో మరింత మెరుగ్గా ఉండేవిధంగా ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మల్లక్ పల్లి లోని ఉన్నత పాఠశాలలోని పదో తరగతిని కలెక్టర్ సందర్శించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న తరగతిలో పాఠ్యాంశాల బోధన గురించి కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్ట్ ల గురించి ఆరా తీశారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని కలెక్టర్ అడిగారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అక్కడే ఉన్న డీఈవో ఎల్ వి గిరిరాజ్ గౌడ్ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన నాలుగు, ఐదు తరగతులను నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు మెనూ ఏంటి, ఏం వండారు, ఎంతమంది విద్యార్థులకు వంట చేశారు అని మధ్యాహ్న భోజనం వండిన నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఇదే మండలంలోని నారాయణగిరి లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి బాలికలు, బాలుర సెక్షన్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికల తరగతిలో నేచురల్ రిసోర్సెస్( సహజ వనరులు) అనే పాఠ్యాంశ బోధన సాగుతుండగా విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యాంశాన్ని చదివించారు. విద్యార్థినులకు అప్పటికప్పుడే నేచురల్ రిసోర్సెస్ ఏంటి అనే ప్రశ్నకు జవాబులు రాయాలని చెప్పగా విద్యార్థినిలు సమాధానాలు రాశారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలుర సెక్షన్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ డాక్టర్ బి. రాంధన్, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు, విద్యార్థుల ప్రగతి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉపాధ్యాయుల డైరీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ఏ విధంగా రివిజన్ చేయిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు బాగుండటంతో పాటు , పదో తరగతి బాలికలు విద్యా ప్రగతి పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను చదువులో మరింత మెరుగుపరచాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ (రివిజన్) చేయించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎంఈవో డాక్టర్ బి.రాంధన్ , తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో కమటం అనిల్ కుమార్, మల్లకపల్లి, నారాయణగిరి గ్రామాల సర్పంచులు గిన్నారపు లత, పుట్ట రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను కలిసిన సీపీఐ నాయకులు

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)కాజీపేట : కాజీపేట్ మండల తహసిల్దార్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిహెచ్ రాజు కుమార్ ను శాలువాతో సన్మానించి సిపిఐ కాజీపేట మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, సిపిఐ కాజీపేట మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, సిపిఐ కాజీపేట్ మండల సహాయ కార్యదర్శి బరిగెల కుడి స్వామి, సిపిఐ జిల్లా సమితి నాయకురాలు రాస మల్ల దీన, భుక్య స్వరూప, లకావత్ లక్ష్మి, వైఎస్ఆర్నగర్ కార్యదర్శి రీల్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్‌లు అందజేసి దిశానిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

### దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

### జోగిపేట అందోల్ మున్సిపాలిటీ పీఠం పై బిఆర్ఎస్ పార్టీ జండా ఎగరాలి



అందోల్ /సంగారెడ్డి : జోగిపేట - అందోల్ మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో బిఆర్ ఎస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శ్రీ జోగినాథ్ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మంగళవారం అభ్యర్థుల చేతికి పార్టీ బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'గులాబీ' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది. బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు 01 వార్డు మన్నే చక్రపాణి,02 వార్డు జేన్న విజయ్ కుమార్,03 వార్డు పస్తం ప్రవీణ్, 04 వార్డు మల్కల మాదవి,05 వార్డు తాలుక విజయ లక్ష్మి, 06 వార్డు రొయ్యల నాగ రాణి,07 వార్డు మహ్మద్ షకీల్ ఖురేషి, 08 వార్డు రాచకొండ నాగ రత్నం గౌడ్, 09 వార్డు హన్మంత్ రావుపేట శోభ నారాయణ గౌడ్,10 వార్డు చౌరీగారి విజయ లక్ష్మి,11 వార్డు బీర్ల లత,12 వార్డు అల్లే విద్య, 13 వార్డు పట్లురి శివ శేఖర్,14 వార్డు పల్లె నాగ జ్యోతి,15 వార్డు మహ్మద్ ఇమ్రాన్ ఖాన్,16 వార్డు గాజుల రవి కుమార్, 17 వార్డు కెడవత్ గణేష్,18 వార్డు కట్టెల నాగ జ్యోతి,19 గడిండ్ల భారతి విఠల్ గౌడ్,20 వార్డు డాకురి బుగుడాల నాగభూషణం లు ఎన్నికల బరిలో ఉన్నారు.వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి..6 గ్యారెంటీలు,420 దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం చేసిన మంచి పనులను, అమలైన సంక్షేమ పథకాలు, వారు పొందిన లబ్దిని ఓటర్లకు గుర్తు చేసి, రానున్న రోజుల్లో మనం చేసే అభివృద్ధిని వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.వార్డుల వారీగా పెద్ద, చిన్న కార్యకర్త అని తేడా లేకుండా అందరిని సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.జోగిపేట - అందోల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోనూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, మాజీ గ్రంథాలయం చైర్మన్ నరహరీ రెడ్డి, సీనియర్ నాయకులు మాసన్ పల్లి నారాయణాయ,మాజీ వరం చైర్మన్ వీరా రెడ్డి,పట్టణ అధ్యక్షులు సారా శ్రీధర్,లక్ష్మికాంత్ రెడ్డి,చాపల వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మేడారం సమ్మక్క సారక్క జాతర అందరి సహకారంతో విజయవంతం




ములుగు ఫిబ్రవరి 03;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగళవారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జాతర విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అంటూ మేడారం జాతరకు 40 రోజుల ముందు నుండి నిర్విరామంగా కృషి చేశామన్నారు.జాతరలో నుండి మేడారం వరకు గల అడవిలోని రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల ట్రాఫిక్ జామ్ జరిగిందని మరో మారు ఇలాంటి సంఘటనలు జరగకుండా రోడ్డు విస్తరణ కావాలని ప్రభుత్వానికి విన్నవించాం అన్నారు. పూర్తిగా అడవి కావడం మూలాన రహదారి విస్తరణ జరగలేదన్నారు. మేడారంలో మీడియాను, పూజారులను ఎవరు అడ్డగించలేదని అన్నారు. వివిఐపి తాకిడి అధికంగా ఉన్నందున ఆర్టీసీ బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగిందన్నారు. సుమారు ఒక కోటి 50 లక్షల భక్తులు అమ్మవార్ల దర్శనం కొచ్చారని వెల్లడించారు.

## 136 పోలింగ్ బూతులలో 818 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల నియామకం




మల్కాజిగిరి, ఫిబ్రవరి 3, (విజన్ ఆంధ్ర): మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా లోని పలుమున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను పిఒ, ఎపిఓలను రాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేశారు. జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికలు జరిగనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల సమక్షంలో ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన 68 వార్డులకు గాను 136 పోలింగ్ బూతులలో 818 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఓ సుజాత తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో పులి సంచరిస్తున్న ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర):జిల్లాలోని కొన్ని గ్రామాల పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లుగా అటవీ శాఖ అధికారులు గుర్తించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రాజాపేట మండలం బసంతాపూర్ గ్రామంలో నిన్న రాత్రి పులి దాడిలో మృతి చెందిన లేగ దూడ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఇటీవల గ్రామాలలో పులి సంచరిస్తున్నందున పులిని పట్టుకోవడానికి చేసే ప్రయత్నాల పై అటవీ అధికారులతో కలెక్టర్ చర్చించారు.అటవీ అధికారులు పులిని పట్టుకోవడానికి థర్మల్ డ్రోన్ ను ఉపయోగించి పులి సంచరిస్తున్న ప్రదేశాలను వీడియో తీయడం ,ట్రాప్ కెమెరా, పులిని బంధించడానికి బోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అటవీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.ప్రత్యేకంగా అడవి ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకూడదని, వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని తెలిపారు.రాత్రి వేళలో పశువులను బయటికి వదలకుండా పశువుల పాకలో వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.పులి కనిపించినట్లు గమనించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు లేదా స్థానిక గ్రామ పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.వాటి దగ్గరకు వెళ్లే ప్రయత్నం చేయరాదని అన్నారు.జిల్లా యంత్రాంగం మరియు అటవీ శాఖ సిబ్బంది పులి అడుగు జాడలను గమనిస్తూ , దాని పట్టుకోవడానికి, అడవిలోకి పంపడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భయాందోళన నకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం




సంగారెడ్డి జిల్లా, పిబ్రవరి 3, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణం, సంగారెడ్డిలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధిగా మారిందని తెలిపారు. అయితే కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి సరైన వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు యువత ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు అధ్యాపకులు కేన్సర్ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు, ప్రారంభ దశలో గుర్తింపు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్ కేన్సర్, సర్వికల్ కేన్సర్ పై ప్రత్యేక అవగాహన కల్పించి, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే యువతలో పెరుగుతున్న మౌత్ కేన్సర్, లంగ్ కేన్సర్ వంటి వ్యాధులకు ధూమపానం పొగాకు వాడకం ప్రధాన కారణమని తెలిపారు. కేన్సర్ వ్యాధి నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం మానసిక ఒత్తిడి నియంత్రణ ఎంతో అవసరమని నిపుణులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సా సౌకర్యాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. కేన్సర్ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలు, భయాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు కేన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు పోస్టర్లు మరియు సమాచార పత్రాలు పంపిణీ చేయబడింది. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు సమాజానికి కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు కేన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, న్యాయ అవగాహన, సామాజిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కేన్సర్ వ్యాధిపై సమగ్ర అవగాహన పెంపొందించబడింది.

## సూక్ష్మ పరిశీలకులు విధులపై పూర్తి అవగాహనతో పనిచేయాలి


### లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఈవో భోజన్న సూచన




నిర్మల్, ఫిబ్రవరి 03,(విజన్ ఆంధ్రా); మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నందున తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సూచించారు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు, పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ విధానం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి ప్రక్రియను నిశితంగా గమనిస్తూ, ఏవైనా అసాధారణ పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల స్వచ్ఛతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పేరుతో ఫేక్ ప్రొఫైల్

### -పోలీసులకు ఫిర్యాదు




జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పేరుతో ఒక షేక్ ప్రొఫైల్ సృష్టించినట్లు కలెక్టర్ గుర్తించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.అయితే ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్,ఇతర సామజిక మాధ్యమాల్లో ఏ ఇతర సోషల్ మీడియాలో తన పేరుతో వచ్చే మెసేజ్ లకు ప్రజలు,అధికారులు స్పందించవద్దని ఆయన కోరారు. ఫేక్ అకౌంట్ పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడి ఎవరు ఇబ్బందులకు గురికావద్దని ఆయన ప్రజలకు సూచించారు.

## "బాల కార్మికత్వం నిర్మూలన ఒక సామాజిక బాధ్యత"

### డాక్టర్ బండి సాయన్న అధ్యక్షులు స్కోప్ సంస్థ



బాల్యం అనేది ప్రతి పిల్లవాడి జీవితంలో అత్యంత విలువైన దశ. ఆ వయస్సులో పాఠశాలలు, పుస్తకాలు, ఆటపాటలు, కలలు ఉండాలి. కానీ సమాజంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ చిన్నారులు చదువుకు దూరమై, కఠినమైన పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఇదే మన సమాజం ఎదుర్కొంటున్న పెద్ద సవాలు. బాల కార్మికత్వం లక్షణాలు:పేదరికం, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అవగాహన లోపం, వలస జీవితం వంటి కారణాలు పిల్లలను పనిలోకి నెట్టేస్తున్నాయి. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకంటే తక్షణ ఆదాయానికే ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఈ సమస్యకు ఒక కారణం. ఫలితంగా పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటోందిభారత రాజ్యాంగం, బాలల హక్కుల చట్టాలు స్పష్టంగా చెప్పేది ఒక్కటే 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం నేరం. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ఈ చట్టాలు పూర్తిగా అమలవడం లేదు. హోటళ్లలో, దుకాణాల్లో, పరిశ్రమల్లో, నిర్మాణ పనుల్లో, గృహ పనుల్లో ఇంకా అనేక మంది పిల్లలు కనిపిస్తూనే ఉన్నారు.బాల కార్మికత్వం వల్ల ఒక తరం భవిష్యత్తే అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. చదువు లేకుండా, నైపుణ్యాలు అభివృద్ధి చెందకుండా పెరిగే పిల్లలు రేపటి సమాజానికి బలమైన పౌరులుగా మారలేరు. అందుకే బాల కార్మికత్వం నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు మన అందరి సామాజిక బాధ్యత.ఈ దిశగా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ శాఖ, కార్మిక శాఖ కలిసి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. "ఆపరేషన్ ముస్కాన్" ; 'ఆపరేషన్ స్మైల్' వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పిల్లలను పనుల నుంచి విడిపించి, మళ్లీ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. అలాగే తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, సంక్షేమ పథకాలను అందించడం ద్వారా పిల్లల భవిష్యత్తును రక్షించే ప్రయత్నం జరుగుతోంది.బాల కార్మికత్వ నిర్మూలన ఉద్యమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సంస్థ అధినేత భువన్ రిభు దేశవ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో దేశవ్యాప్తంగా సుమారు 420 స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ విభాగాలు, పోలీస్ శాఖ, న్యాయవ్యవస్థ, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకుని వేలాది బాల కార్మికులను రక్షించింది. నేటికీ రక్షిస్తుంది. భువన రిభు గారి ప్రధాన విజయాల్లో బాల కార్మికత్వం, బాల అక్రమ రవాణా, బాల దోపిడీ వంటి సమస్యలపై దేశవ్యాప్తంగా అవగాహన పెంచడం ఒకటి. చట్టాల అమలును బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి వల్ల అనేక రాష్ట్రాల్లో బాలల రక్షణ వ్యవస్థ మరింత ప్రభావవంతంగా మారింది. పిల్లలను కేవలం రక్షించడం మాత్రమే కాకుండా, వారికి పునరావాసం, విద్య, గౌరవమైన జీవితం అందేలా దీర్ఘకాలిక చర్యలు తీసుకోవడం ఈ సంస్థ ప్రత్యేకత.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు అనేకమంది పిల్లల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. బాల్యం తిరిగి పొందిన ఆ చిన్నారుల చిరునవ్వులే ఈ ఉద్యమానికి నిజమైన విజయ సూచికలు.బాల కార్మికత్వం నివారణకు సూచనలు / మార్గాలు:1. విద్యకు ప్రాధాన్యం: ప్రతి పిల్లవాడిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి, నిరంతరంగా చదువు కొనసాగించేలా చూడాలి.2. తల్లిదండ్రులకు అవగాహన: బాల కార్మికత్వం వల్ల కలిగే నష్టాలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.3. పేదరిక నిర్మూలన పథకాలు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలి.4. చట్టాల కఠిన అమలు: బాల కార్మికులను నియమించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి.5. సామాజిక భాగస్వామ్యం: గ్రామస్థాయి కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పిల్లల రక్షణకు కృషి చేయాలి.6. వలస కుటుంబాలపై ప్రత్యేక దృష్టి: వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయాలి.7. ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం: బాల కార్మికులు కనిపిస్తే చైల్డ్‌లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలి8. పునరావాసం కౌన్సిలింగ్: పనుల నుంచి విడుదలైన పిల్లలకు కౌన్సిలింగ్, బ్రిడ్జ్ కోర్సులు అందించాలి9. మీడియా ఓ ప్రచారం: బాల కార్మికత్వం వ్యతిరేక సందేశాలను మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి10. పిల్లల హక్కుల పరిరక్షణ: ప్రతి చిన్నారికి భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించే వాతావరణం రూపొందించాలిబాలల హక్కుల కోసం అంకితమైన నాయకుడు -- భువన్ రిభు.పిల్లల హక్కుల పరిరక్షణ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక ఉద్యమం. ఆ ఉద్యమానికి భారతదేశంలో బలమైన నాయకత్వాన్ని అందిస్తున్న వ్యక్తి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) ప్రాజెక్ట్ అధినేత భువన్ రిభు. ఆయన తన జీవితాన్ని బాలల హక్కుల కోసం అంకితం చేసి, వేలాది మంది పిల్లల జీవితాల్లో వెలుగులు నింపారు. భువన్ రిభు భారతదేశంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల అక్రమ రవాణా నివారణ, బాలల రక్షణ, పునరావాసం వంటి అంశాలపై అహర్నిశలు కృషి చేస్తున్నారు. పిల్లలు పని చేయడానికి కాదు, చదవడానికి, ఆడుకోవడానికి, గౌరవంతో జీవించడానికి పుట్టారని ఆయన బలంగా నమ్ముతారు.ఈ ఆలోచనతోనే ఆయన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) అనే జాతీయ స్థాయి ఉద్యమాన్ని స్థాపించారు. ఈ వేదిక ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు, పోలీస్ విభాగాలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయం ఏర్పడి, పిల్లల రక్షణ మరింత ప్రభావవంతంగా మారింది. భువన్ రిభు నాయకత్వంలో వేల సంఖ్యలో బాల కార్మికులను రక్షించి, వారికి విద్య, పునరావాసం మరియు భద్రత కల్పించారు. అలాగే ఆపరేషన్ స్మైల్, పిల్లల అక్రమ రవాణా కార్యక్రమాల అమలులో ఆయన కీలక మార్గదర్శకుడిగా నిలిచారు. ఈ కార్యక్రమాల ద్వారా కనిపించకుండా పోయిన పిల్లలను గుర్తించి, వారి కుటుంబాలకు తిరిగి చేర్చడం సాధ్యమైంది.పిల్లల హక్కుల పరిరక్షణలో చట్టాల అమలు చాలా ముఖ్యమని గుర్తించిన భువన్ రిభు, సంబంధిత అధికారులకు శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టాల బలోపేతానికి కూడా విశేషంగా కృషి చేశారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బాలల పరిరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయన లక్ష్యంఆయన చేసిన సేవలకు గాను దేశీయంగా, అంతర్జాతీయంగా అనేక ప్రశంసలు లభించాయి. అయినప్పటికీ, అవార్డుల కంటే ఒక పిల్లవాడి చిరునవ్వే తనకు గొప్ప గుర్తింపని ఆయన భావిస్తారు."పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తు" అనే నినాదంతో భువన్ రిభు సమాజాన్ని నిరంతరం చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్నారు. భువన్ రిభు వంటి నాయకుల కృషి వల్లే నేడు వేలాది మంది పిల్లలు బాల్యాన్ని కోల్పోకుండా, హక్కులతో కూడిన జీవితం పొందుతున్నారు. ఆయన సేవలు పిల్లల హక్కుల ఉద్యమంలో ఒక ప్రేరణగా నిలుస్తాయి.

## మున్సిపల్ ఎన్నికల లో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

### -- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పులకు తావివ్వకూడదని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.మంగళవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, తహసీల్దారులు, మండల ఎంపీడీవోలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈరోజు(పిబ్రవరి 3) న సాయంత్రం 3.00 గంటల వరకు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థిత్వ ఉపసంహరణకు గడువు ముగుస్తుందని స్పష్టం చేశారు.ఉపసంహరణ ప్రక్రియ పూర్తైన అనంతరం మిగిలిన అభ్యర్థుల వివరాలను నమూనా--7 (ఫారం--7) లో నమోదు చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా రూపొందించాలని, నమూనా--7 తయారు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు.మొదట రాజకీయ పార్టీల బీ--ఫారమ్‌లు ఆధారంగా ఆయా అభ్యర్థులకు సరైన గుర్తులు కేటాయించాలని, అనంతరం స్వతంత్ర అభ్యర్థులు కోరుకున్న విధంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వారికి గుర్తులు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొదురుపాకలో బస్టాండ్ నిర్మాణానికి వినతి



బోయినపల్లి మండలం, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర)బోయినపల్లి మండలంలోని కొదురుపాక గ్రామ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య బస్టాండ్, బస్టాప్ లేకపోవడమే. ఈ సమస్య కారణంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత వారం కొదురుపాక గ్రామ సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి గ్రామ సమస్యలను వివరించారు. అధికారి స్పందించిన మంత్రి కరీంనగర్ ప్రాంతీయ రవాణా అధికారికి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మంత్రి ఆదేశ పత్రంతో నేడు కరీంనగర్ ప్రాంతీయ రవాణా అధికారి రాజు గారిని కలిసి కొదురుపాకలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని, అలాగే బస్సులు గ్రామంలో ఆగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ప్రాంతీయ రవాణా అధికారి త్వరలోనే గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తెరపాక సుధాకర్,

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## –జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వివిధ వార్డులు, పలు విభాగాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులను వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్త నిల్వ గదిని పరిశీలించి వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై విచారించి వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారిలో సామాన్యులు, ఆదివాసి గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు



అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. రోగుల ఆరోగ్య స్థితిగతులపై వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరు సురక్ష బస్టాండ్‌లో ట్రాఫిక్ నియంత్రణకు డెలినేటర్ పోస్టులు ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఫిబ్రవరి : 03 : మణుగూరు సురక్ష బస్టాండ్ వద్ద ప్రయాణికులు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ పాటి. నాగబాబు, సబ్ ఇన్స్పెక్టర్. నగేష్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ డెలినేటర్ పోస్టులు ఏర్పాటు చేశారు. బస్టాండ్ సమీపంలోని రోడ్డుపై రిఫ్లెక్టివ్ స్టిక్కర్లతో కూడిన ఆరెంజ్ రంగు డెలినేటర్ పోస్టులను బోల్టులతో బిగించి శాశ్వతంగా ఏర్పాటు చేశారు. దీంతో బస్సులకు, ప్రయాణికులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా వాహనాల రాకపోకలు సజావుగా సాగనున్నాయి.అలాగే ఆటోలు పోలీసులు నిర్దేశించిన మార్గంలోనే వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. రాత్రివేళ డ్రైవర్లకు స్పష్టంగా కనిపించేలా ఈ పోస్టులపై హెచ్చరిక స్టిక్కర్లు ఏర్పాటు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : రాష్ట్ర హౌసింగ్ సెక్రెటరీ ఎం.డీ వీ.పీ.గౌతమ్

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 3, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహిర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని



లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4 వేల ఇండ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు.మోడల్ హౌస్‌లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



మందమర్రి,ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర)క్యాతనపల్లి మున్సిపాలిటీలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగులుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బొజ్జ రాజయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి సుమన్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ నమ్ముకుని పనిచేస్తే తమకు అవమానమే మిగిలిందని,నమ్ముకున్న పార్టీ మమ్మల్ని మోసం చేసిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలంతా (బిఆర్ఎస్) వచ్చాం" అని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉండేది బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. అభివృద్ధిని ఆకాంక్షించే వారు కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న వారు తిరిగి బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై డీజీపీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు




గద్వాల ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర)మున్సిపాలిటీ ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ శ్రీ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఎన్నికల నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని, మున్సిపాలిటీ వారీగా సమస్యాత్మక, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు మాత్రమే కాకుండా, విజేత ర్యాలీలపై కూడా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని డీజీపీ స్పష్టం చేశారు.అలాగే ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జోగుళాంబ గద్వాల్ జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళికలు, సున్నిత ప్రాంతాల గుర్తింపు, పోలీసు బలగాల వినియోగం వంటి అంశాలను డీజీపీ కి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్సై కె.టి. మల్లేష్, డీసీఆర్బీ ఎస్సై సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,.సీ.పీ



నిజామాబాద్, ఫిబ్రవరి 03 :(విజన్ ఆంధ్ర) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య జిల్లా అధికారులతో కలిసి మంగళవారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని సీ.ఎం సభా స్థలిగా ఖరారు చేసిన నేపథ్యంలో కలెక్టర్ , సీ.పీ క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక తదితర వాటి ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ సర్దార్ సింగ్, ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

# ములుగు మునిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరడ ఖాయ

## మాజీ మతి సతవతి రాథోడ్



ములుగు ఫిబవరి 03;విజన్ ఆధ పతినిధిమగళవార సాయత బీఆర్ఎస్ జిలా కారాలయలో జరిగిన సమావేశలో మాజీ మతి, మునిపల్ ఎనికల ఇనార్ సతవతి రాథోడ్ పాలొని మాటాడుతూ ములుగు మునిపాలిటీలో బిఆర్ఎస్ బలపరిచిన అభరులను భారీ మెజారిటీతో గెలిపిచాలని బిఆర్ఎస్ పారీ తోనే ములుగు అభివది చెదిదనారు. ములుగు మునిపాలిటీ ఏరదుటకు కెసిఆర్ కషివలే జరిగిదని ములుగును జిలా చేసి పజల అభివది కషి చేశారనీ, మునిపాలిటీ ఇకా అభివది చెదాలటే కేసీఆర్ తోనే సాధమనారు.మాజీ జడీ చైరన్ నాగజోతి మాటాడుతూ సమక సారక జాతరలో 50 కోటు కూడా ఖరు లేదనారు జాతరలో జరిగిన తపిదాలను కపిపుచుకోవడానికి బిఆర్ఎస్ పై నిదలు వేసునారనారు. ఈ కారకమలో జిలా అధక్షులు కాకుల మరి లక్షణ్ బాబు, సీనియర్ నాయకులు గోవిద నాయక్, రమేష్ రెడి తదితర నాయకులు , మునిపాలిటీ అభరులు పాలొనారు.

# గౌతమ్ నగర్ లో రూ 25 లక్షలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3, (విజన్ ఆంధ్ర): గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధే తన లక్ష్యమని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ లో రోడ్ నెంబర్ 8, 10, 12 లలో రూ 25 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ నిర్మాణం పనులను ఆమె, ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేస్తున్నానని అన్నారు. అభివృద్ధి పనుల లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు ఆమె సూచించారు. మల్కా జిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో నే అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని ఈ సందర్భంగా కార్పొరేటర్తెలిపారు.



ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ పట్నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లో అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



కల్లూరు, పిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) కల్లూరు మున్సిపాలిటీ గా ఏర్పాటు అయిన తరువాత తొలిసారిగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో 20 వార్డులలో అభ్యర్థులను బరిలో నిలిపిన కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క వార్డులో పోటీ చేసేందుకు ఇద్దరు ముగ్గు ఆశవాహు లు నామినేషన్ వెసిన పార్టీ అధిష్టానం వారికీ నచ్చచెప్పి నామినేషన్ లు విత్ డ్రా తీసుకునేలా కృషి చేసిన సీనియర్ నాయకులు, ఆయా వార్డులలో ప్రజాభిప్రాయం స్వీకరించి గెలిసే అభ్యర్థులకు బి –పామ్ లు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది.20 వార్డుల లో కాంగ్రెస్ ప్రకటించి బి –ఫామ్ లు తీసుకున్న కౌన్సలర్లు1వ వార్డు : జిల్లెల్ల స్వాతి 2వ వార్డు : బీరవల్లి మాధవరావు3వ వార్డు : దాసరి సుధారాణి4వ వార్డు : భూక్య రాంబాయి5వ వార్డు : శీలం కోటేశ్వరి6వ వార్డు : బానోతు మారోణి7వ వార్డు : ధరావత్ మోహన్ నాయక్8వ వార్డు : లక్కినేని సతీష్9వ వార్డు : కళ్యాణపు కృష్ణకుమారి10వ వార్డు: పెద్దబోయిన లక్ష్మి నరసింహారావు11వ వార్డు: కృష్ణంశెట్టి లక్ష్మి12వ వార్డు: షేక్ ఉస్మాన్13వ వార్డు: కుసునూరు లక్ష్మి14వ వార్డు: షేక్ జేబురున్నీస బేగం అఫ్రోజ్15వ వార్డు: యాస నాగమణి16వ వార్డు: దామాల రాజు17వ వార్డు: వేము విజయలక్ష్మి18వ వార్డు: దోసపాటి శ్రీనివాసరావు19వ వార్డు: ఖమ్మంపాటి రాధ వీరస్వామి20వ వార్డు: గుండ్ల పుల్లారావు

# గోధూర్ విద్యార్థిని రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షకు ఎంపిక



మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లాలోని పొన్నాల గార్డెన్ లో ఈ నెల తేదీ : 02/ 02/2026 రోజున జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీలలో గోధుర్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట రుప్లాష తృతీయ స్థానం సాధించి, ఈ నెల ఏడవ తేదీన హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీలకు ఎంపికైందని ఇబ్రహీంపట్నం ఎంఈవో బండారి మధు తెలిపారు. కాగా తృతీయ స్థానం సాధించినందుకు కార్యక్రమ నిర్వాహకులచే వెయ్యి రూపాయలతో పాటు జ్ఞాపికను, సర్టిఫికెట్ ను అందుకోవడం జరిగిందన్నారు. ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థినీలు బోడ హర్షిణి, ఆర్మూర్ హారిణి మండల స్థాయి ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ రూప్లాష ను, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జోగ శివ కళ్యాణ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మధు, ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

## ఎంపీడీవో శ్రీనివాస్

తాండూర్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించాలని తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు .మంగళవారం రోజున కర్నలఘట్టం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు తమ విధులకు సరైన సమయంలో రావడంతో పాటు విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు వారికి ప్రతిరోజు మధ్యాహ్నం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాలక ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.. ఈ కార్యక్రమంలో తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, నాయకులు పురం శెట్టి అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తాం: రవీంద్రారెడ్డి

బద్వేలు, ఫిబ్రవరి 3 (విజన్ఆంధ్ర )కాశి నాయన మండలానికి చెందిన రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.ప్రతి రైతు సేవా కేంద్రానికిపోతే యూరియా అందుతుందని ప్రతి ఒక్క రైతుకు సరిపడా యూరియా అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కావున రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. రంపాడు రైతు సేవ కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారనే విషయం మా దృష్టికివచ్చిందన్నారు.రంపాడు రైతు సేవా కేంద్రం లో 350 బస్తాల యూరియా అందుబాటులో ఉందన్నారు. బుధవారం 350 బస్తాలు వస్తాయని తెలిపారు. మండలానికి కావాల్సిన అంత యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు .రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల టిడిపి నాయకుడు పోలిరెడ్డి పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ఉపసంహరణ --ఫారం సమర్పణ ప్రక్రియ కొనసాగుతున్న దృష్ట్యా, జిల్లా ఎస్పీ డి.జానకి, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా విధుల నిర్వహణపై పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ ఉపసంహరణ మరియు బీ--ఫారం సమర్పణ ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అభ్యర్థులు, వారి అనుచరులు మరియు ప్రజలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నామినేషన్ ఉపసంహరణ మరియు బీ--ఫారం సమర్పణకు చివరి రోజు కావడంతో, ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్శనలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఇతర సిబ్బంది ఉన్నారు.


# పెండింగ్ పనులకు అనుమతి మంజూరు చేయాలి

## కార్పొరేటర్ కొత్తపల్లి మీనా



మల్కాజిగిరి, ఫిబ్రవరి 3, (విజన్ ఆంధ్ర):నేరేడ్మెట్‌డివిజన్‌లో పెండింగ్ పనులకు అనుమతి మంజూరు చేయాలని స్థానికకార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆమె, జీహెచ్ఎంసీ కార్యాలయంలో కమిషనర్ కర్ణన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని నేరేడ్మెట్ మరియు యాప్రాల్ ప్రాంతాలకు సంబంధించిన పెండింగ్ పనులు, కొత్తగా ప్రతిపాదించిన రోడ్లు, బాక్స్ డ్రైన్ల వివరాలతో కూడిన జాబితాను కమిషనర్ కి అందజేశారు. కనీసం కొన్ని ముఖ్యమైన రోడ్లకైనా తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ తో మాట్లాడి, ప్రాధాన్యత కలిగిన రోడ్లకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. అలాగే, వాయుపురి కాలనీలోని అంతర్గత రోడ్లు దెబ్బతిన్న పరిస్థితిని, అక్కడ ఎక్కువగా రిటైర్డ్, సీనియర్ సిటిజన్స్ నివసిస్తున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీ అంతర్గత రోడ్లకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఆదిత్య, వాయుపురి కాలనీ ప్రెసిడెంట్ జి.ఎస్. రెడ్డి, సెక్రటరీ రమేష్ కుమార్, శ్యామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి పై సమీక్షించిన కలెక్టర్




నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర నారాయణపేట జిల్లా మద్దూరు,కొత్తపల్లి, గుండుమాల్, కోస్గి ( కొడంగల్ నియోజకవర్గం)లోని మండలాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు,హౌసింగ్ ఏ ఈ లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యం చేరుకున్న లక్ష్యం పై సుదీర్ఘంగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజక పరిధిలోని మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యం వంద శాతం సాధించాలని ఆదేశించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులను కలిసి దశల వారీగా నిర్మాణం చేయించి బిల్లులు ఇప్పించి వారిని ప్రోత్సహించాలన్నారు. ఒక్కో గ్రామానికి మంజూరైన ఇండ్లు, ప్రస్తుతం అవి ఏ దశల్లో ఉన్నాయనే పూర్తి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలలో వెనకబడిన గ్రామాలలో వారం రోజుల్లో పురోగతి సాధించేందుకు ప్రయత్నం చేయాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కోస్గి మండలంలోని గ్రామాలకు ఇచ్చిన ఇండ్ల టార్గెట్ లో 100 శాతం నిర్మాణాలను ప్రారంభింపజేసిన సర్జఖాన్ పేట, చెన్నారం గ్రామాల కార్యదర్శులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఆ గ్రామాలలో వంద శాతం నిర్మాణాలు ఎలా ప్రారంభింప చేశారో వెనకబడిన గ్రామాల కార్యదర్శులకు తెలిపి వారు కూడా పురోగతి సాధించేందుకు సహకరించాలని కోరారు. కొడంగల్ నియోజక వర్గంలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉందని, అంతలోపు అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాన్ని 90 శాతమైన సాధించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఆస్తి పన్నులు వసూలు, పారిశుద్ధ్యం పై కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవో లు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ ధర్నాను సక్సెస్ చేయాలి

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న నిర్వహించే ఛలో ఢిల్లీ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి లో మంగళ వారం ఛలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మారిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ( టెట్)ను సత్వరమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ( పి ఆర్ టి యు టి ఎస్ ) , ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ( ఎ ఐ జె ఎ సి టి ఓ), ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ( ఎ ఐ ఎఫ్ టి ఓ) ల పిలుపు మేరకు ఈ నెల 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి ధర్నా ప్రారంభమవుతుందని అన్నారు. ధర్నాను విజయవంతం చేసేందుకు గాను ఇప్పటికే ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి నేతృత్వంలోని పి ఆర్ టి యు



టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ లతో కూడిన బృందం ఢిల్లీ కి చేరిందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి ల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు ఢిల్లీ ధర్నాకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఛలో ఢిల్లీ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఈ సందర్భంగా చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.మురళి ధర్, నాగేశ్వర్ రెడ్డి , మదన్ మోహన్ , బి.శ్రీనివాస్ రావు, కావాలి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్--XIIలో విశేష సేవలందించిన స్టేక్‌హోల్డర్లకు ప్రశంసాపత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్--XII2026 కార్యక్రమంలో భాగంగా, గత నెల జనవరి 01 నుండి 31 వరకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా బాల కార్మికత్వ నిర్మూలన కోసం సమన్వయంతో కృషి చేసిన వివిధ శాఖల సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. జానకి మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రశంసా పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మికత్వం సమాజానికి ముప్పుగా మారుతున్న తరుణంలో, పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖలు, సంస్థలు కలిసి పనిచేయడం అత్యంత అవసరమని అన్నారు. ఆపరేషన్ స్మైల్--శ×× కార్యక్రమం విజయవంతం కావడంలో పోలీస్ సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) సిబ్బంది, లేబర్ సిబ్బంది, డిసిపియు (ఐజూఖ) సిబ్బంది, ఎన్జీవోలు, ఆశ్ర సిబ్బంది సమిష్టిగా బృందాలుగా ఏర్పడి చురుకుగా పనిచేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషి వల్లే బాల కార్మికత్వ నిర్మూలన దిశగా సానుకూల ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొంటూ, భవిష్యత్తులో



కూడా ఇదే విధమైన సమన్వయం కొనసాగించాలని సూచించారు. పిల్లల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా పోలీస్ శాఖ ఎప్పటికీ ముందుంటుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఆపరేషన్ స్మైల్- కార్యక్రమానికి నోడల్ అధికారిగా అదనపు ఎస్పీ శ్రీ ఎన్.బి. రత్నం సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకితభావంతో పనిచేసిన అన్ని శాఖల సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ క్రమంలో వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జఔజ చైర్మెన్ నయీముద్దీన్, ఆపరేషన్ స్మైల్- సబ్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్, లేబర్ అధికారి అల్తాఫ్, ఆశ్ర సిబ్బంది, చీ+ూం, ఐజూఖ సిబ్బందిూుఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలపై రాండమైజేషన్ నిర్వహించిన కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవిసమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ,భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 82 వార్డులు,320 పోలింగ్ స్టేషన్లు ఉండగా,20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1922 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి ఆర్.డి.ఓ నవీన్, హాజరయ్యారు.

# బిజెపి మహాసభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ ఎన్నికల్లో భాగంగా బిజెపి కార్పొరేట్ అభ్యర్థుల ప్రచారం కోసం ఏర్పాటు చేసిన మహాసభ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పాల్గొననున్నారు .సభా వేదిక ప్రాంగణాన్ని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సీనియర్ నాయకుడు చింతల రామచంద్రారెడ్డిలతో కలిసి పనులను పరిశీలించారు. మంగళవారంమహబూబ్ నగర్ వీఎూ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ ను చేరుకుని ఏర్పాట్లు సమీక్షించి పలు సూచనలు చేశారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ , మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ హాజరుకానున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యకర్తల సమావేశం ప్రాంగణాన్ని పరిశీలించి, ఏర్పాట్లను సమీక్షించారు.

# రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే

**ఉదాహరణ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే**

**భూమాఫీయాకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు టికెట్లు.**

**దొంగలు, దొంగలే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కరీంనగర్ కార్పొరేషన్ లో పోటీ.**

**గుమ్లాపూర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బహిరంగ సభ హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, ముగ్గురు మంత్రులు.**

**చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర)ఈనెల 11న జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5వ తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకానున్నారని డిసిసి అధ్యక్షులుచొప్పదండి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం రోజున హోటల్ వి పార్క్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ తో కలసి సత్యం మాట్లాడుతూ, గుమ్లాపూర్ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి బహిరంగ సభ



నిర్వహించనున్నాము ఈ సందర్భంగా ముక్యమంత్రిపలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించే అవకాశం ఉంది అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాల నుండి మేము చేసిన అభివృద్ధి, సంక్షేశం, రానున్న మూడు సంవత్సరాల్లో చేయనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా ప్రజలతో సమావేశం కావడానికి నిర్ణయించు కున్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఈ జిల్లాకు సంబంధించినటువంటి అందరూ శాసనసభ్యులు కార్పొరేషన్ చైర్మన్లు లైబ్రరీ చైర్మన్లు మార్కెట్ చైర్మన్ లు వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అందరూ కూడా హాజరు కాబోతున్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాకు సంబంధించి కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి మున్సిపాలిటీ, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నాం. ఏ సర్వే చూసినా జిల్లా ప్రజలు ఇవ్వనున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానుంది. రాష్ట్రంలో కూడా ఇదే విజయ పరంపర కొనసాగుతుంది. 2023 శాసనసభ ఎన్నికల అప్పుడు ఆనాడు బిఆర్ఎస్ ను గద్దెదింపి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టిన నాటినుండి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కొనసాగుతుంది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సున్నా కు పరిమిత మయ్యింది, 2023 ఎన్నికల అప్పుడు ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు ప్రతిపక్ష పాత్ర వశించలేనటువంటి అసమర్ధ స్థితిలో బిఆర్ఎస్ నాయకత్వం ఉంది, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మేము పెద్ద ఎత్తున విజయం సాధించాము మేము గెలిచామని సర్వేలన్నీ మాకుఅనుకూలంగా ఉన్నాయని మైండ్ గేమ్ ఆడిన న హరీష్ రావు విఫలమయ్యారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనం అన్నారు. అందరికీ మాయొక్క విజ్ఞప్తి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు, ఆశించడం తప్పు కాదు నాయకత్వం కోరుకోవడం, పోటీ చేయాలనుకోవడం తప్పు కాదు కానీ పార్టీ ఒకసారి అభ్యర్థులను నిర్ణయించిన తర్వాత ఎవరైనా ఇండిపెండెంట్ ఉంటే వారందరూ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎవరికైతే అధికారికంగా బీఫామ్ ఇస్తుందో వాళ్లందరికీ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము, ఈ మూడు సంవత్సరలతో పాటు మరో ఐదేళు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఉండబోతుంది అన్నారు. ఈ విలేకరుల సమావేశం లోసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, బాబుల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాన్సర్ మహమ్మారిని దూరం చేయండి

**- అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్**

**-- అంతర్జాతీయ కాన్సర్ డే**

నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా మంగళవారం "అంతర్జాతీయ కాన్సర్ డే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట ఆధ్వర్యంలో నారాయణపేట లోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో విద్యార్థులతో కాన్సర్ వ్యాధి గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరయ్యారు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాన్సర్ మహమ్మారి గురించి తెలుసుకొని దానిని నిర్మూలించడానికి తమవంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇట్టి సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా, క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం ఈ దినోత్సవం లక్ష్యం. క్యాన్సర్ అనేది ఒక మహమ్మారి వ్యాధి, దీనిని ముందుగానే గుర్తిస్తే నయం చేయవచ్చు. క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యుపరమైన కారణాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, మద్యపానం, ధూమపానం. బాధ్యత గల పౌరులుగా మనవంతు భాగంగా, క్యాన్సర్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, కాలుష్యానికి దూరంగా ఉండడం, మద్యపానం, ధూమపానం మానేయడం,



క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటివి పాటించాలని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కె. లక్ష్మీపతి విద్యార్థులతో మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడానికి వైద్య పరీక్షలు అవసరమని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ లాంటి పరీక్షలు చేయించుకోవాలని, సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వీటి గురించి అవగాహన పెంచడం ద్వారా, మనం ఈ వ్యాధిని నివారించవచ్చు, ముందుగానే గుర్తించవచ్చు, మరియు సరైన చికిత్స పొందొచ్చని తెలిపారు. హాజరైన అతిధులు కాన్సర్ అవగాహనతో పాటు విద్యార్థులకు అవసరమైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్నిజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు కాన్సర్ పై అవగాహన కల్పించి, కాన్సర్ నిర్మూలనకు మన వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల భోధన, బోధనేతర సిబ్బంది తో పాటు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, న్యాయ శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ తనిఖీలలో 7 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం

## -- సిఐ శివ శంకర్



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలోని ఎర్రమన్ను గుట్ట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో ఎఫ్ఎస్‌టీ (ఖీూ) టీమ్, పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి యద్గిరి నుంచి సికింద్రాబాద్‌కు తరలిస్తున్న సుమారు 7 కేజీల వెండి ఆభరణాలను అధికారులు గుర్తించారు. వెండి ఆభరణాలకు సంబంధించిన తగు ఆధారాలు చూపించాలని కోరగా, సంబంధిత వ్యక్తి సరైన పత్రాలు సమర్పించలేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పగించడం జరిగిందిఈ తనిఖీల్లో నారాయణపేట పట్టణానికి చెందిన యాదయ్య మరియు రూరల్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్‌లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు సిఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో పాల్గొని వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వెండి ఆభరణాలను రాత్రి 12:00 గంటల సమయంలో గ్రీవియన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది అని అధికారులు తెలిపారు.

# సుస్మితకు 75 కోట్ల లాభం



మెగాస్టార్‌చిరంజీవి గురించి మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో తనకున్న రికార్డులు ఆయనను చాలా గొప్పగా పరిచయం చేస్తూ ఉంటాయి. 70 సంవత్సరాలవయసులో కూడాప్రస్తుతం ఇండ స్ట్రీలో ఉన్న యంగ్ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా సినిమాలను చేస్తున్న ఘనత తనకే దక్కుతుంది. అలాంటి చిరంజీవి రీసెంట్ గా 'మన శంకర్ వరప్రసాద్' సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధిం చాడు. ఇక ఈ సినిమాకి తన కూతురు అయిన సుష్మిత ఒక ప్రొడ్యూసర్ గా కొనసాగిన విషయం మనకు తెలిసిందే. ఇక మరో ప్రొడ్యూసర్ గా సాహు గారపాటి వ్యవహరించారు. వీళ్ళిద్దరు కలిసి ఈ సినిమా కోసం 150 కోట్ల బడ్జెట్ ను కేటాయించారు. ఇందులో సుష్మిత కొణిదల 75 కోట్ల వరకు బడ్జెట్ పెట్టినట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా ఇప్పుడు 400 కోట్ల మార్క్ ను టచ్ చేస్తున్న క్రమంలో దాదాపు 200 కోట్ల వరకు రిటర్న్ వచ్చే అవకాశాలైతే ఉన్నాయి. అంటే తను పెట్టిన పెట్టుబడి 75 కోట్లు తీసేస్తే ఆమెకు దాదాపు 125 కోట్ల వరకు ప్రాఫిట్ అయితే వచ్చినట్టుగా తెలుస్తుంది. ఇక ఏది ఏమైనా కూడా చిరంజీవి తన కూతుర్ని స్టార్ ప్రొడ్యూసర్ గా మార్చాలనే ఉద్దేశ్యంతో తను చేస్తున్న ఈ కమర్షియల్ సినిమాకి ప్రొడ్యూసర్ గా వ్యవహరించమని చెప్పినట్టుగా తెలుస్తుంది.ఎలాగూ అనిల్ రావిపూడి చేసే సినిమా సక్సెస్ ని సాధిస్తుందని చిరంజీవికి తెలుసు?ఒకవేళ తేడా కొట్టిన కూడా ఈ సినిమా పెట్టిన బడ్జెట్ ను రికవరీ చేయగలదనే నమ్మకం చిరంజీవికి ఉంది. కాబట్టే సాహు గారపాటి గారితో కొలాబ్రేట్ చేసి మరి సుస్మిత ని ప్రొడ్యూసర్ గా పరిచయం చేశాడు.ఇక ఏది ఏమైనా కూడా ఈ సినిమా వల్ల సుష్మిత మంచి ప్రొడ్యూసర్ గా అవతరించిందే రాబోయే సినిమాలతో కూడా ఆమె సక్సెస్ ఫుల్ సినిమాలను చేయగలిగితే టాప్ ప్రొడ్యూసర్ గా మారుతుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?




# రజనీకాంత్ బయోపిక్ రెడీ..



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే ఉండే క్రేజ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పని లేదు. ఆయన వాకింగ్ స్టైల్, డ్యాన్స్‌కే కోట్లాది మంది అభిమానులు ఫిదా అయ్యారు. బస్ కండక్టర్ స్థాయి నుంచి స్టార్‌గా ఎదిగిన ఆయన ప్రయాణం ఇండస్ట్రీలో ఎందరికో స్ఫూర్తి. ఆయన బయోపిక్ సిల్వర్ స్క్రీన్‌పై రానుందంటూ ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. తాజాగా దీనిపై ఆయన కుమార్తె ఐశ్వర్య ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.రజనీ కాంత్ బయోపిక్‌పై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఐశ్వర్య ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. తన తండ్రి ఆటో బయోగ్రఫీ వర్క్ ఇప్పటికే ప్రారంభం అయినట్లు తెలిపారు. ఇది రిలీజ్ అయ్యాక వరల్డ్ వైడ్‌గా ఓ సెన్సేషన్ అవుతుందని అన్నారు. దీంతో అభిమానుల్లో ఓ కొత్త ఉత్సాహం నెలకొంది. అయితే, ఈ బయోపిక్‌లో ఎవరెవరు నటిస్తున్నారు? ఎవరు డైరెక్ట్ చేయబోతున్నారు? అనే వివరాలు తెలియాల్సి ఉంది. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. ఇండస్ట్రీలో ంఎ వినియోగం మంచిదే అయినా అది ఎప్పటికైనా కృత్రిమమే అనేది గుర్తించుకోవాలన్నారు ఐశ్వర్య. అధునాతన టెక్నాలజీ సాయంతో 'కోచ్చాడయాన్ (2014)' వంటి విజువల్ వండర్ తెరకెక్కించగలిగామని చెప్పారు. వీలైతే భవిష్యత్తులో అలాంటి మూవీస్ తీయడం తనకు ఇష్టమని అన్నారు.

'3', 'లాల్ సలామ్' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన ఐశ్వర్య... 'విత్ లవ్' అనే మూవీకి నిర్మాతగా వ్యవహరించారు.ఈ మూవీలో 'టూరిస్ట్ ఫ్యామిలీ' డైరెక్టర్ అభిషన్ జీవింత్ హీరోగా నటించగా... మదన్ దర్శకత్వం వహించారు. 'ఛాంపియన్' ఫేం అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించారు. ఫిబ్రవరి 6న సినిమా తెలుగులోనూ రిలీజ్ కానుంది. అటు, రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్ 2'తో బిజీగా ఉండగా జూన్ 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

# రికార్డుల వర్షం కురిపిస్తున్న 'మన శంకరవప్రసాద్ గారు'





మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కిన తాజా ఎంటర్‌టైనర్ 'మన శంకరవప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకుంది. విడుదలైన మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న ఈ చిత్రం మూడు వారాలు గడిచినా థియేటర్లలో జోరుగా వసూళ్లు సాధిస్తూ దూసుకెళ్తోంది. చిరంజీవి మార్క్ కామెడీ టైమింగ్, స్టెప్పులు, యాక్షన్ సీన్స్‌కు తోడు అనిల్ రావిపూడి స్టైల్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువ చేసింది.చిత్రబృందం అధికారిక ప్రకటన ప్రకారం ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.350 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రీజినల్ సినిమాల్లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల జాబితాలో చోటు దక్కించుకుంది.ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ ఈ మూవీ రన్‌ను మరింత బలపరుస్తోంది. పండుగ సీజన్ ముగిసినా థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించడం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది.థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలనే ఆసక్తి కూడా ప్రేక్షకుల్లో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో 'మన శంకరవప్రసాద్ గారు' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 11 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభమయ్యే అవకాశముందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఇది అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ, ఫిబ్రవరి రెండో వారంలో ఓటీటీ రిలీజ్ దాదాపు ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు కీలక పాత్రల్లో మెరిశారు. సంగీత దర్శకుడు భీమ్స్ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు మరింత బలాన్నిచ్చాయి. మొత్తంగా చూస్తే థియేటర్లలో రికార్డుల వర్షం కురిపిస్తున్న 'మన శంకరవప్రసాద్ గారు' త్వరలోనే ఓటీటీలోకి రానుండటంతో మెగా అభిమానులు మరోసారి ఈ ఎంటర్‌టైనర్‌ను ఇంటి వద్దే ఆస్వాదించేందుకు రెడీ అవుతున్నారు.

# 'హనీ' ట్రైలర్ లాంచ్‌లో దివి వాద్య కామెంట్స్ వైరల్

## బెదిరిస్తారు, ఆ తర్వాత మామిడికాయలు ఇస్తారు





బుల్లితెరపై ప్రసారమైన పాపులర్ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 4 ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న తెలుగు నటి దివి వాద్య. బిగ్ బాస్ షో అనంతరం వరుస సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. తాజాగా ఆమె కీలక పాత్రలో నటించిన తెలుగు హారర్ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రం 'హనీ' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర, నటి దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటుడు రాజా రవీంద్ర కూడా ముఖ్య పాత్ర పోషించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో చిత్రబృందం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దివి వాద్య చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈవెంట్‌లో మాట్లాడిన దివి మొదట దర్శకుడు కరుణ కుమార్‌తో పని చేయాలనే తన కోరికను వ్యక్తపరుస్తూ, పలాస సినిమా సమయంలో కలిసినా అప్పట్లో అవకాశం రాలేదని, ఈ కథ వినగానే చాలా ఎగ్జైటెడ్‌గా ఫీలయ్యానని తెలిపింది. నవీన్ చంద్ర, దివ్య పిళ్లై, రాజా రవీంద్ర వంటి అనుభవజ్ఞులైన నటులతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందని, ఈ సినిమా ప్రేక్షకులను వెంటాడే విధంగా ఉంటుందని, అందరూ ఫిబ్రవరి 6న థియేటర్లకు వెళ్లి చూడాలని కోరింది. అనంతరం మీడియా ప్రతినిధులు ఆమె పాత్ర గురించి ప్రశ్నించగా, ట్రైలర్‌లో కనిపిస్తున్నట్లు తన క్యారెక్టర్‌లో డార్క్ షేడ్స్ ఉంటాయని సింపుల్‌గా సమాధానం ఇచ్చింది. అయితే ఆమె అలా చెప్పగానే పక్కనే ఉన్న రాజా రవీంద్ర "ఏయ్" అంటూ సరదాగా వారించడం అక్కడ నవ్వులు పూయించింది. దానికి స్పందించిన దివి "చెప్పొద్దా?" అంటూ సరదాగా ప్రశ్నించగా, రాజా రవీంద్ర నిశ్శబ్దంగా ఉండిపోయాడు. వెంటనే దివి "ఇలా అందరి ముందు బెదిరిస్తారు× ఎవరు లేనప్పుడు మాత్రం మామిడి కాయలు ఇస్తారు" అని చమత్కరించడంతో హాల్ మొత్తం నవ్వులతో మార్మోగింది. దాంతో రాజా రవీంద్ర షూటింగ్ సమ్మర్‌లో జరిగిన విషయమని వివరణ ఇచ్చాడు. రిపోర్టర్లు మామిడి కాయల విషయంపై అడగగా, సెట్స్‌లో రాజా రవీంద్ర గారి హాస్పిటాలిటీ చాలా బాగుండేదని, అదే ఉద్దేశంతో అలా అన్నానని దివి క్లారిటీ ఇచ్చింది. అనంతరం తన పాత్రపై మాట్లాడుతూ, సినిమాలో తన డార్క్ సైడ్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుందని, ఇలాంటి నెగెటివ్ లేదా డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలు భవిష్యత్తులో మరింత వస్తాయని ఆశిస్తున్నానని చెప్పింది. దర్శకుడు కరుణ కుమార్ తన నుంచి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తీసుకున్నారని, తానేనా ఇలా చేశానని అనిపించేలా పని చేయించారని పేర్కొంది. మొత్తానికి 'హనీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దివి వాద్య చేసిన సరదా వ్యాఖ్యలు, రాజా రవీంద్రతో జరిగిన ఫన్నీ మోమెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

# టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ జోరు.. పార్ట్ 2, పార్ట్ 3లతో రాబోతున్న భారీ సినిమాలు!



ఒకప్పుడు సినిమా అంటే ఒక పార్ట్‌తో ముగిసిపోయే కథ. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలుగు ప్రేక్షకులు ఎక్కువగా వినని "సీక్వెల్" అనే పదం ఇప్పుడు ఇండస్ట్రీలో అత్యంత వినిపిస్తున్న మాటగా మారింది. ఒక హిట్ సినిమా వస్తే× దానికి రెండో భాగం, మూడో భాగం తీసే ట్రెండ్ వేగంగా పెరుగుతోంది. దర్శకులు, హీరోలు, నిర్మాతలు అందరూ ఇప్పుడు సీక్వెల్స్‌పైనే దృష్టి పెడుతున్నారు. ప్రేక్షకుల్లోనూ అదే ఆసక్తి కనిపిస్తుండటంతో ఇది ఇండస్ట్రీలో ఓ కొత్త ట్రెండ్‌గా మారింది. ఫ్యామిలీ ఎమోషన్‌తో కూడిన క్రైమ్ థ్రిల్లర్‌గా 'దృశ్యం' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వెంకటేష్ నటించిన 'దృశ్యం', 'దృశ్యం 2' రెండూ సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పుడు 'దృశ్యం 3' కోసం సిద్ధమవుతున్నారు. మలయాళ వెర్షన్ ఇప్పటికే పూర్తయి విడుదలకు రెడీగా ఉండగా, హిందీ వెర్షన్ షూటింగ్ దశలో ఉంది. రెండో భాగం ముగిసిన దగ్గర నుంచే మూడో భాగం ప్రారంభమవుతుందని సమాచారం.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ఏడాది రెండు భారీ సీక్వెల్స్‌తో రానున్నాడనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. అవే 'కల్కి 2', 'సలార్ 2'. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్‌లో బిజీగా ఉన్న ప్రభాస్× వాటి తర్వాత 'కల్కి 2'ను మొదలు పెట్టి, ఆపై 'సలార్ 2'పై దృష్టి పెట్టనున్నాడని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ నీల్ ఇతర ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాతే 'సలార్ 2' పట్టాలెక్కే అవకాశం ఉంది.ఎన్టీఆర్ – కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'దేవర'కు సీక్వెల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'దేవర 2' స్క్రిప్ట్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని, త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని సమాచారం. యంగ్ హీరో తేజ సజ్జ కూడా సీక్వెల్స్ రేసులో ముందంజలో ఉన్నాడు. 'జాంబిరెడ్డి 2', 'జై హనుమాన్', 'మిరాయ్ 2' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. 'జై హనుమాన్'లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి కీలక పాత్ర పోషించనున్నాడనే వార్త సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. చిన్న సినిమాల సీక్వెల్స్ కూడా రేసులో ఉన్నాయి. 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'ఇుచీఇు రిపీట్' పేరుతో రాబోతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన'మ్యాడ్' సిరీస్ ఇప్పటికే రెండు భాగాలతో విజయం సాధించగా, ఇప్పుడు 'మ్యాడ్ జూనియర్స్' రూపొందుతోంది. హారర్ థ్రిల్లర్ 'పొలిమేర 3'ను పాన్ ఇండియా స్థాయిలో తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి మాత్రమే కాకుండా 'పుష్ప 3','కార్తికేయ 3', 'టిల్లు క్యూబ్', 'కేజీఎఫ్ 3' వంటి ప్రాజెక్టులు కూడా భవిష్యత్తులో రాబోతున్నాయి. వీటిపై అధికారిక ప్రకటనలు ఆలస్యమవుతున్నా ప్రేక్షకుల్లో మాత్రం భారీఆసక్తి ఉంది.మొదటి భాగం విజయాన్ని కొనసాగించడం సీక్వెల్‌లకు పెద్ద సవాలే. కథ, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ బ్యాలెన్స్‌గా ఉంటేనే ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చు. అయితే ట్రేడ్ వర్గాల అభిప్రాయం ప్రకారం రాబోయే సీక్వెల్స్ కూడా విజయవంతమైతే టాలీవుడ్‌లో ఈ ట్రెండ్ మరింత వేగంగా విస్తరించే అవకాశముంది.

# మత్స్యరైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



పాలేరు ఆర్వీ, ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర) మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను అంశంపై 30రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మొదటి రోజు మంగళవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనట్లు పాలేరు మత్స్యపరిశోధన స్థానం అధిపతి డాక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బానోతు నాగులు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు, లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ.. ఈ మూడు రోజులు ఈ బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను శిక్షణ కార్యక్రమంలో మా మత్స్య శాస్త్రవేత్తలు రైతులకు ఫ్లాక్ తయారీ, లాభనష్టాలు, ఉపయోగాలు, ఫీడింగ్, నీటి నాణ్యత, వ్యాధుల గురించి సంక్షిప్తంగా వివరిస్తారని, క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ విధానాన్ని చూపిస్తారని తెలిపారు. యంగ్ ప్రొఫెషనల్ కుమారి బానోతు దివ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు స్థితిగతుల గురించి మత్స్యకారులకు, రైతులకు మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టడానికి కావలసిన నీటి నాణ్యత ప్రమాణాలు అయినటువంటి పీహెచ్, డీఓ (ప్రాణవాయువు), అమ్మోనియా, నైట్రైట్, నీటి కాఠిన్యత, ఆల్కలినిటీ మొదలగు నీటి నాణ్యత ప్రమాణాల సగటు మోతాదుల గురించి, వాటి మేనేజ్మెంట్ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో బయోఫ్లాక్ నుంచి వాటర్ శాంపుల్స్ కలెక్ట్ చేసి వారి స్వహస్తాలతో కిట్స్ ద్వారా వాటర్ క్వాలిటీ పారామీటర్స్ ను నిర్ధారించారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగు చేపట్టేటప్పుడు స్థల ఎంపిక గురించి ఫ్లాక్ తయారీ కోసం వాడే వివిధ రకాల ముడి పదార్థాల గురించి, ఫ్లాక్ తయారీలో తీసుకోవలసిన మెలకువల గురించి, మేత పోషక విలువలు, మేత యాజమాన్యం గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. కార్యక్రమంలో కుమారి బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలి

## -- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లాలోని భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ భూత్పూర్ మున్సిపల్ పరిధిలో 10 వార్డు లు,దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో12 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో (కలెక్టరేట్) కంట్రోల్ రూమ్ నం. ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు 08542-241165 సంప్రదించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీని కట్టడి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి.ఫిబ్రవరి 3: జిల్లాలో ఆహార కల్తీని కట్టడి చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆహార తనిఖీ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఆహార తనిఖీ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, వైద్య, విద్యా, పంచాయతి రాజ్, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆహార భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు.

# డైరీ రైతుల సమస్యలను లోక్‌సభలో లేవనెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన డైరీ రైతులు, పశుపోషకులు ఎదుర్కొంటున్న సమస్యలను లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ జిల్లాలో పశువుల మేత లభ్యత, వెటర్నరీ సేవల అందుబాటు, పశువుల వ్యాధుల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధ్యయనం చేసిందా? అని ఎంపీ ప్రశ్నించారు.మొబైల్ వెటర్నరీ యూనిట్లు ( ఏం డబ్ల్యూ యు ఎస్ , నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ( ఎన్డిడిపి ), రాష్ట్రీయ గోకుల్ మిషన్, జంతు ఆరోగ్య కార్యక్రమాల కింద వరంగల్ జిల్లాకు అందించిన సహాయంపై వివరాలు కోరారు. అలాగే గత మూడేళ్లలో ఎన్ని గ్రామాలు కవర్ అయ్యాయి, ఎన్ని పశువులకు టీకాలు వేశారు, నేషనల్ అనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ ( ఎన్ఏడిసిపి ) కింద జరిగిన కార్యక్రమాలపై స్పష్టత ఇవ్వాలని వరంగల్ కావ్య పశుసంవర్ధక, మత్స్య, డైరీ శాఖ మంత్రిని కోరారు.డైరీ రైతులకు సమయానికి, న్యాయమైన ధరకు పాల సేకరణ జరిగేలా తీసుకున్న చర్యలు, చిల్లింగ్ సెంటర్లు--ప్రాసెసింగ్ మౌలిక వసతుల బలోపేతం, వ్యాధుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు చేపట్టిన చర్యలపై కూడా వివరాలు కోరారు.దీనికి మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వక సమాధానంలో రాష్ట్ర ప్రభుత్వాల కార్యాచరణ ప్రణాళికల ఆధారంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వరంగల్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ప్రత్యేక అధ్యయనం చేసినట్టు పేర్కొనలేదని వెల్లడించారు.రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద వరంగల్ జిల్లాలో 92,104 పశువులకు ఇన్సెమినేషన్, మొత్తం 1.23 లక్షల కృత్రిమ గర్భధారణలు జరిగాయని, 57,103 మంది రైతులు లబ్ధిపొందినట్లు తెలిపారు. సెక్స్ సార్టెడ్ సీమన్, ఐ వి ఎఫ్ సాంకేతికత, మైత్రీ టెక్నీషియన్లు, ప్రోజెనీ టెస్టింగ్, సీమన్ స్టేషన్ల బలోపేతం వంటి కార్యక్రమాలపై వివరించారు.గత ఐదేళ్లలో తెలంగాణకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.57.95 కోట్లు, నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డైరీ డెవలప్‌మెంట్ కింద రూ.95.84 కోట్లు, లైవ్‌స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కింద రూ.61.19 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణకు మంజూరైన 100 మొబైల్ వెటర్నరీ యూనిట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పంపిన కారణంగా ప్రస్తుతం కేంద్ర పథకం కింద ఒక్క ఏం డబ్ల్యూ యు కూడా పనిచేయడం లేదని వెల్లడించారుఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, --- వరంగల్ జిల్లాకు ప్రత్యేకంగా అవసరాలపై అధ్యయనం లేకపోవడం, మొబైల్ వెటర్నరీ యూనిట్లు పనిచేయకపోవడం వల్ల రైతులకు సకాలంలో వైద్య సేవలు, మేత సహాయం అందకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం డైరీ రంగాన్ని బలోపేతం చేసి రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు అందించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా జరపాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) : ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే



ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని సూచించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగ్రత్తతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్పొరేట్ అభ్యర్థులకు బి ఫారం

## అందించిన మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే కార్పొరేట్ అభ్యర్థులకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బి ఫారం లను మంగళవారంభారత రాష్ట్ర సమితి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని ఇంటింటా వివరించాలని, కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. అవతలి పార్టీ బెదిరింపులు, కవ్వింపులకు భయపడవద్దని, అన్నింటికీ తానున్నానని, అన్నీ తానే చూసుకుంటానని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మన సర్కారే వస్తదని ధీమా వ్యక్తంచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని, అందుకు అంతా కలిసి శ్రమించాలని సూచించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పి మున్సిపల్ ఏన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వెంట నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్, 12 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా టైంపాస్ చేస్తున్నాయని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్రమైన వ్యతిరేకత



ఏర్పడిందని అన్నారు. మహబూబ్ నగర్ లో ఎతీం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందింది. పూర్తి చేయకుండా ఎక్కడికక్కడ పనులు నిలిపివేశారు.గతంలో ఎతీం ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులతో రోడ్లు.. మురుగు కాలువలు కడుతున్నారు. కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, పట్టాన అధ్యక్షులు శివరాజ్ , మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనేయులు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## ప్రజలు కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తి తో ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 03,(విజన్ ఆంధ్ర)జరగబోయే మంచిర్యాల కార్పొరేషన్ మరియు లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు.జిల్లా కేంద్రంలోని అయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ను మంగళవారం నిర్వహించారు. మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పొందినవారి గెలుపు తథ్యం అని అన్నారు.ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు,క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని,అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పంచాయతీ ఫలితాలే మాదిరిగా,ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కారు గుర్తుకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందడంతోనే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ బలం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు.పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన పూర్తి అసంతృప్తిగా ఉన్నారని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 అమలు గాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరొకసారి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలకు గుర్తు చేయాలని తెలిపారు.నాయకులు,కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో చురుకుగా ఉండాలన్నారు. మంచిర్యాల కార్పొరేషన్, లక్షెట్టిపేట మున్సిపాలిటీ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గాదె సత్యం,నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న,ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, మంచిర్యాల మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్,లక్షెట్టిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్, మరియు హాజీపూర్ మండల వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు,టీబిజికెఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర మానసిక ఆరోగ్యం పై ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టి చేతనారెడ్డి గైనకాలజిస్ట్ ఆర్వీఆర్ హాస్పిటల్ మహబూబ్నగర్ మాట్లాడుతూ మనమంతా ప్రతి విషయానికి ఏఐపై ఆధారపడడం వలన మానసిక మేధస్సు పై ప్రభావం చూపుతుంది దైనందిన జీవితంలో సరైన సమయానికి ఆహారం, నిద్ర, సోషల్ మీడియా ఎక్కువగా వాడటం, అలానే ఇతరుల దగ్గర ఇలాంటి విషయాలు పంచుకోకుండా ఒంటరిగా ఉండటం వలన నిరాశకు గురికాబడి ప్రవర్తన లోపాలు ఆహార రుగ్మతల వల్ల వంటి మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. మహిళల్లో రుతు చక్రం కారణంగా నాలుగు హార్మోన్ల అస్థిరత వలన వారిలో ఆరు ముండ్ల అసమతుల్లత ఏర్పడి చిన్న విషయాలకే అతిగా స్పందించడం వంటి మానసిక సమస్యలకు గురి కావడం, ప్రస్తుతం 15 నుండి 29 సంవత్సరాల వయసున్న పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనివల్ల దేశాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది.ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కొరకు దైనందిన జీవితంలో సరైన వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, కొద్ది మొత్తంలోనే కెఫిన్ మరియు ఆల్కహాల్ తీసుకోవడం, క్రమం తప్పకుండా నిద్రపోవడం, సామాజికంగా అందరితో కలిసి పోవడం, మనకు అనుకూలమైన వాస్తవిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం, అధిక మోతాదులో మెడిసిన్స్ తీసుకోకపోవడం వలన ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో దానిని నిర్లక్ష్యం చేయకుండా ఎలా సంరక్షించుకోవాలో విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్. అమాన ముంతాజ్ జహాన్, ప్రిన్సిపాల్. డాక్టర్. పద్మ అనురాధ, ఇ.క్యూ.ఏ.సి. కొ.ఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రీదేవి, జంతుశాస్త్ర విభాగాధిపతి.డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్, మహిళా సాధికారత ఇంచార్జ్. వాసంతి, డాక్టర్. పి. విజయలక్ష్మీ, జంతుశాస్త్ర అధ్యాపకులు, అధిక సంఖ్య

# తేజస్ అకాడమీ ప్రభంజనం సృష్టించింది

## 30 మంది విద్యార్థులు ఇండియన్ సర్వీస్ లో ఉద్యోగాలు సాధించారు.

## ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించిన చైర్మన్ సతీష్ రావు.




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర)తేజస్ ఐఐటి నీట్ అకాడమీ చరిత్ర సృష్టించిందని 30 మంది విద్యార్థులు ఇండియన్ సర్వీస్ లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని కొత్తపల్లి తేజస్ అకాడమీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇండియన్ సర్వీస్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారి వివరాలు మంగళవారం వెల్లడించిన చైర్మన్ సతీష్ రావుచైర్మన్ సతీష్ రావు మాట్లాడారు...ఇండియన్ నావి, ఎస్ ఎస్ ఆర్ లో 15 ఉద్యోగాలు. ఎస్ఎస్సి, జిడి, సీఐఎస్ఎఫ్ , సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, ఏఆర్, ఎస్ ఎస్ బి లో 15 ఉద్యోగాలు సాధించారు. వీరు ఫిబ్రవరిలో ట్రైనింగ్ కు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.వరుస మా తేజస్ అకాడమీ నుండి కాంపిటీషన్ ఎగ్జామ్లలో కనబరిచి ఉద్యోగాలు సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.2026-27 విద్యా సంవత్సరం నుండి గర్ల్స్ కు డిఫెన్స్ కోచింగ్ ప్రారంభిస్తున్నామన్నారు. విధంగా ఐఐటి,జేఈఈ, మరియు, నీట్ లో మా విద్యార్థులు రాంకులు సాధించాలని ఈలవ్వేట్ అనే ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది హైదరాబాదులోని శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ తో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఇది హైదరాబాద్ వారి ప్రోగ్రాం శ్రీ చైతన్య హైదరాబాద్ వారి ఫ్యాకల్టీతో టు షెడ్యూల్ క్లాసెస్ స్టడీ అవర్ ఎగ్జామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాట్లాడారు... తేజస్ అకాడమీలో చదవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తేజస్ అకాడమీలో చదువుకున్న విద్యార్థులు తప్పకుండా ఉద్యోగం సాధిస్తారని దానికి నిదర్శనం మేమే అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను పూజిస్తారని తెలిపారు. కాంపిటీషన్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యేలా తీర్చి దిద్దుతారని తేజస్ అకాడమీ నెంబర్ వన్ అకాడమీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తేజస్ అకాడమీ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు చింత శ్రీనివాస్ గౌడ్

హుజురాబాద్ : ఫిబ్రవరి 3 : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తుంది.తాజాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణలేదని,ఎమ్మెల్యే అనాలోచిత నిర్ణయాలకు విసుగు చెందామని,ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెన్ పార్టీ మున్సిపల్ అభివృద్ధికోసం నిధులు కేటాయించిందని,తద్వారా మున్సిపల్ ల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.